## విలేఖరులు కావలెను

ప్రతికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136


# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి : 03 సంచిక : 126 ఎడిటర్ : వేణు గోపాల్ రెడ్డి పేజిలు : 08, వెల రూ. 2రూ/ గురువారం - 05 - డిసెంబర్- 2024


## అదానీ ఇచ్చిన రూ.1,750 కోట్ల ముడుపులపై జగన్ తెలివిగా మాట్లాడుతున్నారు!: షర్మిల




2లో

**అమెరికా సంస్థ తన పేరు చెప్పిందా? అని జగన్ మాట్లాడటం విడ్డూరమన్న షర్మిల**

**2021లో నాటి సీఎం అంటే.. జగన్ కాక మరెవరని ప్రశ్న**

**టీడీపీ ప్రభుత్వం ఈ అంశంపై ఎందుకు మౌనంగా ఉంటోందని ప్రశ్న**

**చంద్రబాబుకు ఏమైనా డబ్బులు అందాయా? అని నిలదీత**

అదానీ నుంచి ముడుపులు అందుకున్నట్లు తన పేరు ఎక్కడైనా ఉందా? అని జగన్ తెలివిగా మాట్లాడుతున్నారని, కానీ 2021లో నాటి సీఎం అంటే జగన్ కాక మరెవరు? అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ... అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో వైఎస్ జగన్ రూ.1,750 కోట్ల మేర ముడుపులు అందుకున్నట్లు అమెరికా దర్యాప్తు సంస్థ చెబుతోందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టీడీపీ కూడా అదానీ డీల్ పెద్ద కుంభకోణని ఆందోళన చేసిందని, పెద్ద ఎత్తున ముడుపులు అందాయని పయ్యావుల కేశవ్ కూడా ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. కోర్టుకు కూడా వెళ్లారని తెలిపారు. కానీ ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చాక ఈ అంశంపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అదానీ ఇచ్చిన ముడుపులపై టీడీపీ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని నిలదీశారు.

**చంద్రబాబుకు ఏమైనా డబ్బులు అందాయా?** మిగతా..2లో

## విధులను అడ్డగించి బెదిరించారంటూ కౌశిక్ రెడ్డిపై పోలీస్ అధికారి ఫిర్యాదు



2లో

కేసు నమోదు చేసిన బంజారాహిల్స్ పోలీసులు

బీఆర్ఎస్ ఎమ్మెల్యేతో పాటు మరో 20 మందిపై కేసు

ఫిర్యాదును స్వీకరించాకే బయటకు వెళ్లాలని సీఐని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే

బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై హైదరాబాద్‌లోని

## సీపేజీ..జగన్ పాపమే!!

- పోలవరం స్పిల్‌వే గేట్లు మూయడంతో కాఫర్ డ్యాం మీదుగా వరద ప్రవాహం
- జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే నష్టం జరిగిందని నిరుడే వెల్లడైంది.
- 2020, 2021 వరదల కారణంగానే డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని..
- 2019 మే నెలాఖరులో ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టిన వెంటనే జగన్ పోలవరం పనులను ఆపేశారు.



అమరావతి: ఐదేళ్ల జగన్ పాలనలో పోలవరం ప్రాజెక్టును అనాథను చేశారని తేటతెల్లమైంది. ఆయన నిర్వాకం కారణంగానే కాఫర్ డ్యాంల్లో సీపేజీ ఎగదన్నుతోందని తాజాగా వెలుగులోకి వచ్చింది. 2020, 2021 వరదల కారణంగానే డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని.. కేంద్ర జలసంఘం, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలు భావించాయి. అయితే జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే నష్టం జరిగిందని నిరుడే వెల్లడైంది. గత ఏడాది డిసెంబరు 5న కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ నిర్వహించిన సమీక్షలో ఇది బయటపడింది. డ్యాం గేట్ల నిర్వహణలో మార్గదర్శకాలు పాటించకుండా.. వరదలు వచ్చినప్పుడు స్పిల్‌వే గేట్లను మూసివేశారని.. దీంతో వరద జలాలు ప్రధాన డ్యాం వైపు వెళ్లి.. కాఫర్ డ్యాంల పైనుంచి ప్రవ హించాయని.. దీనివల్ల ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల మధ్య భారీగా నిల్వ చేరి.. సీపేజీ ఏర్పడిందని కేంద్ర జలసంఘం, ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ) సహా కేంద్ర ప్రభుత్వ సంస్థల ఉన్నతాధికారులు ఆ సందర్భంగా చెప్పారు. డయాఫ్రం వాల్‌కు కూడా అంతర్గతంగా నష్టం జరిగిందని.. గైడ్‌బంగ్ కుంగి పోయిందని..

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చితే చరిత్ర క్షమించదు : కేటీఆర్




2లో

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ సాహితీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

వేటగాళ్లు చెప్పే పిట్ట కథలే చరిత్రగా నిలిచిపోతాయనేది అక్షర సత్యం.

హైదరాబాద్ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చితే చరిత్ర క్షమించదు అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు.

## జాక్ పాట్ కొట్టిన రేవంత్ ప్రభుత్వం



- తెలంగాణలో భారీ పెట్టుబడులకు గూగుల్ కంపెనీ సిద్ధమైంది.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమైయ్యారు.
- ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉందని తెలిపారు.

హైదరాబాద్, డిసెంబర్ 04: తెలంగాణలో భారీ పెట్టుబడులకు గూగుల్ కంపెనీ సిద్ధమైంది. అందులోభాగంగా తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ కీలక ఒప్పందం చేసుకుంది.

## తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై కేటీఆర్ షాకింగ్ కామెంట్స్..

తెలంగాణ తల్లి విగ్రహం మార్పు అంశంపై ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరికలు చేశారు.

సీఎం రేవంత్ తీరుపై నిప్పులు చెరిగారు.

నాలుగేళ్ల తరువాత జరగాల్సిన కార్యక్రమం జరిగి తీరుతుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా కేటీఆర్ ఘాటు విమర్శలు చేశారు.



వివరాలు 2లో..

హైదరాబాద్, డిసెంబర్ 04: తెలంగాణ తల్లి విగ్రహం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ తీరుపై నిప్పులు చెరిగారు. ఆయన బుద్ధి కురచ బుద్ధి అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాడు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ తల్లి విగ్రహం మార్పు అంశంపై ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరికలు చేశారు. కేసీఆర్ మీద కోపంతో రేవంత్ రెడ్డి.. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చుతున్నారని విమర్శించారు. తన ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి విరమించుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. లేదంటే.. నాలుగేళ్ల తరువాత జరగాల్సిన కార్యక్రమం జరిగి తీరుతుందని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాన్ని పెట్టిన స్థానంలో భవిష్యత్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుందని తేల్చి చెప్పారు. 2007లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేసిన కేటీఆర్.. తెలంగాణ సమాజం గొప్పతనానికి తెలంగాణ తల్లి నిదర్శనం అని పేర్కొన్నారు. కానీ, నేడు తెలంగాణ తల్లిని పేదరికానికి నిదర్శనంగా రేవంత్ రెడ్డి మార్చారని విమర్శలు గుప్పించారు.

## పోలీసుల విచారణకు సహకరించాలని ఆదేశాలు




2

ప్రజాభవన్ భారికేడ్లను ఢీకొట్టిన కేసులో సాహిల్‌పై కేసు

ఆ తర్వాత దుబాయ్ వెళ్లిపోయిన సాహిల్

బీఆర్ఎస్ నేత, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడు సాహిల్ ఈ నెల 16న పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరు కావాలని

## కొడాలి నాని అనుచరుల వరుస అరెస్టులు..




2

9 మంది వైఎస్సార్‌సీపీ యువ నేతలను అరెస్టు చేసిన గుడివాడ 1 టౌన్ పోలీసులు..

అధికారంలో ఉండగా చేసినా అరాచకాలపై పోలీసులు చర్యలు

కృష్ణా జిల్లా: గుడివాడ వైఎస్సార్‌సీపీ నేత , మాజీమంత్రి కొడాలి నాని అనుచరులను పోలీసులు వరుస అరెస్టులు చేస్తున్నారు. అధికారంలో ఉండగా చేసినా అరాచకాలపై పోలీసులు చర్యలు చేపట్టారు. 9 మంది వైఎస్సార్‌సీపీ యువ నేతలను అరెస్టు చేసిన గుడివాడ 1 టౌన్ పోలీసులు..

## ప్రతి ప్రయాణీకుడి టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ..



2

దేశంలోని ప్రతి రైల్వే ప్రయాణీకుడికి ప్రయాణ టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ

ప్రయాణికులకు సబ్సిడీపై రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా రూ.56,993 కోట్లు

దేశంలోని ప్రతి రైల్వే ప్రయాణీకుడికి ప్రయాణ టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్విని

## జోక్యం చేసుకోండి.. కేంద్రానికి షర్మిల సంచలన లేఖ..



2

- ఏపీలో అదానీ గ్రూప్ కంపెనీ విద్యుత్ కొనుగోలు ఒప్పందం రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం
- సెప్టెంబర్ 2024 నుండి 25 సంవత్సరాల కాలానికి భారాలు వసూళ్లు చేసేలా ఒప్పందం సంతకం చేశారని వెల్లడించారు.
- గత ప్రభుత్వం ఏపీ ప్రజలపై వేల కోట్ల భారం మోపిందని లేఖలో తెలిపారు.


విజయవాడ: సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ కు ఏపీసీసీ చీఫ్ వైయస్ షర్మిల సంచలన లేఖ రాశారు. ఏపీలో అదానీ గ్రూప్ కంపెనీ విద్యుత్ కొనుగోలు ఒప్పందం రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం

## ఆంధ్రప్రదేశ్‌ను వణికించిన భూ ప్రకంపనలు

ఏపీలోని పలు జిల్లాల్లో భూ ప్రకంపనలు

భయంతో ఇళ్ల నుంచి జనాల పరుగులు

తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైంది




అమరావతి, ఏపిలో బుధవారం ఉదయం నుంచి భూ ప్రకంపనలతో ప్రజలను భయకంపితులయ్యారు. చాలామంది ఇళ్ల నుంచి బయటకు పరుగులు పెట్టారు. ఏపిలో చాలా ప్రాంతాల్లో కూడా భూకంపం ప్రకంపనలు సఅష్టించింది. విజయవాడలో కొన్ని సెకన్లపాటు భూమి కంపించింది. ఇక్కడ కూడా భయంతో ప్రజలు ఇళ్ల నుంచి పరుగులు తీశారు. జగ్గయ్యపేట పరిసర గ్రామాల్లో సైతం భూమి కంపించిందని చెబుతున్నారు. ఈ పరిసర ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు సఅష్టించింది. ఎన్టీఆర్ జిల్లాలో భూకంపం ప్రజలను భయాందోళనలకు గురి చేసింది. దీంతో ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి ప్రజలు ప్రాణ భయంతో బయటకు పరుగులు పెట్టారు. ఉదయం 7.27 నిముషాలు నుంచి 7.28 నిముషాల మధ్యలో విశాఖ నగరంలో సీతమ్మ ధార లో కొన్ని ప్రాంతాల్లో కూడా స్వల్పంగా భూమి కంపించింది. పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున భూమి కంపించడంతో పలువురు భయ భ్రాంతులకు గురయ్యారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, జీలుగిమిల్లి బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం, తదితర ఏజెన్సీ ప్రాంతాలలో భూమి స్వల్పంగా కంపించిందని స్థానికులు తెలిపారు. ఉదయం 7 గంటల నుండి ఏడున్నర మధ్యన పలు ప్రాంతాలలో, పలు సమయాలలో ఈ భూమి కంపించిందని తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ , ఆస్తి నష్టం జరగకపోయినా స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఉదయం అకస్మాత్తుగా భూమి కదిలిందని అనిపించడంతో భయానికి గురయ్యామని తెలిపారు. చింతూరు ప్రాంతాల్లో కూడా చాలా చోట్ల భూ ప్రకంపనలు సఅష్టించిందని చెబుతున్నారు. ఏలూరు పరిసర ప్రాంతాల్లో కొన్ని ఏరియాల్లో కూడా భూమి కంపించింది అని ప్రత్యక్ష సాక్షులు అంటున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో గూగుల్ ప్రతినిధులు భేటీ



2

జీఎస్ఈసీ ఏర్పాటు నేపథ్యంలో కృతజ్ఞతలు తెలిపిన సీఎం

ఐటీ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్న రేవంత్ రెడ్డి

జీఎస్ఈసీ సెంటర్ వల్ల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్న సీఎం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జుబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో గూగుల్ ప్రతినిధులు భేటీ అయ్యారు.

## జోక్యం చేసుకోండి.. కేంద్రానికి షర్మిల సంచలన లేఖ..

మొదటి పేజి తరువాయి

కలిగించేలా ఉన్నందున ఒప్పందాన్ని రద్దు చేయాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 2021లో అదానీ, ఏపీ రాష్ట్ర డిస్కమ్‌ల మధ్య విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు జరిగాయని.. ఈ ఒప్పందాల వ్యవహారంలో అదానీ ద్వారా అప్పటి సీఎం జగన్ కు రూ. 1750 కోట్లు ముడుపులు అందాయని అమెరికా దర్యాప్తు సంస్థ నిర్ధారించిందని పేర్కొన్నారు.

### వేల కోట్ల భారం..

ఈ ఒప్పందాల వల్ల గత ప్రభుత్వం ఏపీ ప్రజలపై వేల కోట్ల భారం మోపిందని లేఖలో తెలిపారు. యూనిట్‌కు రూ. 2.49 చొప్పున 7000 మెగావాట్ల సౌర విద్యుత్‌ను సరఫరా చేయాలని సంతకం చేశారని.. సెప్టెంబర్ 2024 నుండి 25 సంవత్సరాల కాలానికి భారాలు వసూళ్లు చేసేలా ఒప్పందం సంతకం చేశారని వెల్లడించారు.

### జోక్యం చేసుకోవాలి:

అధునాతన సాంకేతికతల రాకతో, రోజురోజుకు అధిక-నాణ్యత గల విద్యుత్‌ను పొందడం సులభం అవుతుందన్నారు. ఇది ఆటోమేటిక్‌గా చౌకగా మారుతుందనేది వాస్తవమని.. 25 సంవత్సరాల కాలానికి ఒప్పందాలు కుదుర్చుకోవడం సహేతుకం కాదని తన అభిప్రాయాన్ని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కోలుకోలేని నష్టం అయితే, ఆ భారం చివరికి ఏ తప్పు చేయని ప్రజలపై పడుతుందని లేఖలో వివరించారు. శాశ్వత ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రానికి భారీ ఉపశమనం కలిగించే మీరు జోక్యం చేసుకోవాలని లేఖలో కోరారు.

## పోలీసుల విచారణకు సహకరించాలని ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. ప్రజాభవన్ ఎదుట బారికేడ్లను ఢీకొట్టిన ఘటనలో సాహిల్‌పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసు నమోదైన తర్వాత సాహిల్ దుబాయ్‌కి వెళ్లిపోయాడు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం తాజాగా, అతను దుబాయ్ నుంచి వచ్చి, పోలీసుల ఎదుట విచారణకు హాజరు కావాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. పోలీసుల విచారణకు సాహిల్ సహకరించాలని స్పష్టం చేసింది. ప్రజాభవన్ గేట్లను ఢీకొన్న కారు కేసులో సాహిల్‌ను తప్పించి డ్రైవర్ ఆసిఫ్‌ను నిందితుడిగా చేర్చేందుకు పంజాగుట్ట సీఐ దుర్గారావు ప్రయత్నం చేశాడనే ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి ఉన్నతాధికారులు సీఐని సస్పెండ్ చేశారు. ఈ కేసులో బోధన్ పోలీసులు ప్రేమ్ కుమార్‌ను నిందితులుగా చేర్చారు.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చితే చరిత్ర క్షమించదు : కేటీఆర్

మొదటి పేజి తరువాయి

తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ సాహితీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. సింహాలు తమ గాథ తాము చెప్పుకోకపోతే.. వేటగాళ్లు చెప్పే పిట్ట కథలే చరిత్రగా నిలిచిపోతాయనేది అక్షర సత్యం. యుద్ధంలో గెలిచిన వాడే పరాజితుల చరిత్రను చెరిపేసే ప్రయత్నం చేస్తుంటారు.. అదే తెలంగాణలో జరుగుతుంది. కేసీఆర్ మీద కోపంతో ఎన్టీఆర్ ట్యాంక్ బండ్ మీద పెట్టిన విగ్రహాల గురించి రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తాడు. కానీ కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం గురించి ఒక్క మాట రాదు. శ్వేతసౌధం లాంటి అంబేద్కర్ సచివాలయం గురించి ఒక్క మాట రాదు. పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్ గురించి ఒక్క మాట రాదు.. ఈ పదేళ్లలో జరిగిన నిర్మాణాల గురించి సీఎంకు మాట రాదు. ఎందుకంటే పరాజితుల చరిత్రను చెరిపేయాలనే మూర?పు నాయకులు ఉన్నారు. కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి రూపాన్నే మార్చే ప్రయత్నం చేస్తే చరిత్ర క్షమించదు. దేశంలోనే అత్యంత సుసంపన్నమైన రాష్ట్రంగా ఆర్బీఐ లెక్కల ప్రకారం తలసరి ఆదాయంలో తెలంగాణ ముందుంది. మూర్తీభవించిన ఒక దేవతలాగా తెలంగాణ తల్లిని కేసీఆర్‌తో పాటు కొందరు ఉద్యమకారులు 2007లో రూపొందించారని కేటీఆర్ గుర్తు చేశారు. ఈ ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని పేదరికానికి, సమస్యలకు చిహ్నంగా ప్రతిష్ఠించాలని అనుకుంటున్నారు. కేసీఆర్ చేసిన పోరాటాన్ని రూపుమాపుతా అంటున్నారు.. ఇది ఆమోదయోగ్యం కాదు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు. ఇందిరాగాంధీ నేతృత్వంలో రూపొందించబడ్డ భరతమాత విగ్రహాన్ని వాజపేయీ మార్చలేదు. తెలుగు తల్లి విగ్రహం మారలేదు. ఇక్కడ సీఎం లేకిబుద్ధితో, కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారిస్తే చరిత్ర క్షమించదు. ప్రజల నుంచి ఛీత్కారాలు వస్తాయి. ఇప్పటికైనా విజ్ఞతతో ప్రభుత్వం విరమించుకోవాలి. మళ్లీ నాలుగేండ్ల తర్వాత తప్పకుండా జరగాల్సిన కార్యక్రమం జరుగుతది. తెలంగాణ తల్లే తన సరైన స్థానంలో ఉంటది. రాజీవ్ గాంధీ స్థానంలో తెలంగాణ తల్లి నిటారుగా నిలబడుతది. నిన్ను చూస్తనే ఉంటది. అధికారం ఉంది కాబట్టి నాలుగు రోజుల పాటు సాయుధ బలగాల మధ్య నీ నాటకాలు కొంతకాలం సాగుతాయి. ఎల్లకాలం మాత్రం సాగవు అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ హెచ్చరించారు.

## కొడాలి నాని అనుచరుల వరుస అరెస్టులు..

మొదటి పేజి తరువాయి

పెదపారుపూడి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 2022 డిసెంబర్ 25న.. టీడీపీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు వస్త్ర దుకాణంపై పెట్రోల్ ప్యాకెట్లతో దాడి చేసి అరాచకం సృష్టించారు. ఈ కేసులో 143, 144, 145,188, 427, 506, రెడ్ విత్ 149 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. కృష్ణాజిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గడ్డం గ్యాంగ్ మెరుగుమాల కాళీ పరారీలో ఉన్నాడు. అస్సాం రాష్ట్రానికి పరారైనట్లు పోలీసులు గుర్తించారు. ప్రత్యేక బృందంతో గాలింపుచర్యలు చేపట్టారు. అధికారంలో ఉండగా చేసినా అరాచకాలపై.. నమోదైన కేసులను పోలీసులు తిరగతోడుతున్నారు. వరుస అరెస్టులతో..వైఎస్సార్‌సీపీ అరాచక వాదుల వెన్నులో వణుకు మొదలైంది.

## విధులను అడ్డగించి బెదిరించారంటూ కౌశిక్ రెడ్డిపై పోలీస్ అధికారి ఫిర్యాదు

మొదటి పేజి తరువాయి

బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బుధవారం మధ్యాహ్నం విధులను అడ్డగించి.. బెదిరించారని ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కౌశిక్ రెడ్డితో పాటు మరో ఇరవై మందిపై కేసు నమోదైంది. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. ఆయన వచ్చే సమయానికి సీఐ బయటకు వెళ్తున్నారు. అయితే తన ఫిర్యాదును స్వీకరించిన తర్వాత వెళ్లాలని కౌశిక్ రెడ్డి పట్టుబట్టారు. అయితే తనకు అత్యవసర పని ఉందని, తిరిగి వచ్చాక ఫిర్యాదును స్వీకరిస్తానని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యే విధులకు ఆటంకం కలిగించారని, తమపై ఆగ్రహం వ్యక్తం చేశారని ఇన్స్‌పెక్టర్ తెలిపారు. సీఐ పని మీద వెళ్తుండగా ఆయన కారును బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకొని నినాదాలు చేశారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో సీఐ వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. దీంతో పోలీసులు ఫిర్యాదు చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డితో గూగుల్ ప్రతినిధులు భేటీ

మొదటి పేజి తరువాయి

గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (జీఎస్ఈసీ) ఏర్పాటు కోసం తెలంగాణ ప్రభుత్వంతో గూగుల్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నేపథ్యంలో ఆ సంస్థ సీఐవో రాయల్ హన్సెన్, అరిజిత్ సర్కార్, శ్రీనివాస్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందు వరుసలో ఉందన్నారు. ఐటీ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందన్నారు. గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు వల్ల ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సైబర్ సమస్యలపై హైదరాబాద్ కేంద్రంగా పరిష్కారం లభిస్తుందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్, యాపిల్, అమెజాన్, మెటా సంస్థలు హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయాలను ఏర్పాటు చేశాయన్నారు. ప్రముఖ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఉన్నాయన్నారు. సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ వల్ల హైదరాబాద్‌లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

## 6న విశాఖలో డీప్ టెక్నాలజీ సదస్సు.. సీఎం హాజరు..

విశాఖ: ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం విశాఖ పర్యటనకు వెళ్లనున్నారు. 6వ తేదీ (శుక్రవారం) విశాఖ నోవాటెల్ హొటల్ లో జరగనున్న డీప్ టెక్నాలజీ సదస్సు 2024కు సీఎం హాజరుకానున్నారు. అనంతరం చంద్రబాబు వీఎంఆర్డీఏలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. ఆ తర్వాత పార్టీ కార్యాలయానికి వెళతారు. కాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం రాత్రి విశాఖపట్నం వస్తున్నారు. ఆయన ఆరో తేదీన నోవాటెల్‌లో జరిగే 'డీప్ టెక్నాలజీ సదస్సు-2024'లో పాల్గొంటారు. దీనిని గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ నిర్వహిస్తోంది. దీనికి ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఠక్కర్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సదస్సులో ప్రసంగించిన అనంతరం చంద్రబాబునాయుడు సిరిపురంలోని వీఎంఆర్‌డీఏ కార్యాలయానికి వెళ్లి అధికారులతో సమీక్షిస్తారు. అనంతరం పార్టీ కార్యాలయానికి కూడా వెళతారు.

### వీఎంఆర్‌డీఏలో ఏర్పాట్లు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వీఎంఆర్‌డీఏ కార్యాలయానికి వస్తున్నందున ఆ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను కమిషనర్ విశ్వనాథన్ ఆదేశించారు.

# జాక్ పాట్ కొట్టిన రేవంత్ ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

. దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (జీఎస్ఈసీ) రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ఆ కంపెనీ ముందుకు వచ్చింది. బుధవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ సారథ్యంలో కంపెనీ ప్రతినిధి బృందం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా గూగుల్ ప్రతినిధి బృందంతో వారు కీలక అంశాలను చర్చించారు. అనంతరం ఒప్పందం చేసుకున్నారు.

### ప్రపంచంలో మేటి ఐటీ..

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఈ సేఫ్టీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. గూగుల్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో మరోసారి హైదరాబాద్ మహానగరం ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### ప్రపంచంలోనే ఐదు టెక్ కంపెనీలు..

గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ హాన్సెన్ మాట్లాడుతూ.. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉందని తెలిపారు. ఇప్పటికే ప్రపంచంలో పేరొందిన ఐదు టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్,



అమెజాన్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం సేఫ్టీ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంగా పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు.

### ప్రపంచంలోనే ఐదవది..

హైదరాబాద్ వేదికగా స్థాపిస్తున్న ఈ సెంటర్.. ప్రపంచంలోనే ఐదవది. ఏషియా పసిఫిక్ జోన్‌లో.. టోక్యో అనంతరం ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ ఇదే కావడం గమనార్హం. అధునాతన భద్రతతోపాటు ఆన్‌లైన్ భద్రత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తుంది. అంటే.. ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్ అని చెప్పవచ్చు.

### ప్రపంచంనే అతి పెద్ద కార్యాలయం..

అత్యాధునిక పరిశోధన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, పరిశోధకులకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా ఉపయోగపడుతుందని ఐటీ నిపుణులు చెబుతున్నారు. దేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు పెంపొందించే లక్ష్యంగా ఈ సెంటర్ పని చేయనుందని వివరిస్తున్నారు. ఇప్పటికీ గూగుల సంస్థలో భారీ సంఖ్యలో ఉద్యోగులున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాలయాన్ని గూగుల్.. హైదరాబాద్‌లో నిర్మిస్తోన్న సంగతి తెలిసిందే.

### పలు రాష్ట్రాలు పోటీ..

ఇక ఈ ఏడాది అక్టోబర్ 3వ తేదీన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్క్లేవ్ జరిగింది. ఈ కాన్క్లేవ్ వేదికగా సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు విషయాన్ని ఆ కంపెనీ ప్రకటించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో నాటి నుంచి గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని.. గూగుల్ పెట్టుబడులను ఆహ్వానించేందుకు వివిధ రాష్ట్రాలు తీవ్రంగా పోటీ పడ్డాయి. కానీ గూగుల్ సంస్థ మాత్రం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సుముఖత వ్యక్తం చేసింది.


### ఇటీవల యూఎస్‌లో పర్యటించిన సీఎం

మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఇటీవల అమెరికాలో పర్యటించారు. ఈ సందర్భంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఆ క్రమంలో హైదరాబాద్ వేదికగా ఈ అత్యాధునిక సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించింది. ఈ సెంటర్ ఏర్పాటు ద్వారా వేల సంఖలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

## వైయస్సార్ హార్టికల్చరల్ యూనివర్సిటీ..!! వైస్ ఛాన్సలర్ ఎస్ గోపాల్ అడ్డా..??

- హార్ట్ కల్చరల్ యూనివర్సిటీ పైన విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపించాలి..!!
- అనంతరాజుపేట హార్టికల్చరల్ యూనివర్సిటీలో జరిగిన అక్రమాలకు, మరియు ఉద్యోగులు పోస్టింగ్ ఇవ్వడంలో..!! పూర్తి బాధ్యత వైస్ ఛాన్సలర్ "కే గోపాల్ " దె..!!
- వీరి పైన విజిలెన్స్ ఎంక్వయిరీ వేయవలసిందిగా విద్యాశాఖ మంత్రి వర్యులు ను.. మరియు వ్యవసాయ శాఖ మంత్రి వర్యులును కోరుతున్నా విద్యావేత్తలు..!!

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి డిసెంబర్ 05 జనసముద్రం న్యూస్** :అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని అనంతరాజుపేట పంచాయతీలో వై ఎస్ ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ 2007 వ సంవత్సరంలో ఆచార్య ఎన్ జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి వేరు చేయబడింది. వై ఎస్ ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీకి ప్రభుత్వం నాలుగు ఉద్యాన కళాశాలలు మంజూరు చేసింది ఆ నాలుగటిలో ఒకటి.. అప్పటి ఉమ్మడి కడప జిల్లా రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట దగ్గర మంజూరు చేయబడింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన విశ్వావిద్యాలయం కాబట్టి నాలుగు ఉద్యాన కళాశాలలకు, ఐదు ఉద్యాన పాలిటెక్నిక్స్ కు మరియు వెంకటరమన్నగూడెం పరిపాలన భవనానికి కలిపి 2009 వ సంవత్సరంలో జి ఓ నెంబర్ 64 ప్రకారం టీచింగ్ పోస్టు 30 రెగ్యులర్ ప్రాతిపదికన 15 ఔట్ సోర్సింగ్ లో మంజూరు చేస్తూ అలాగే నాన్ టీచింగ్ పోస్టు 113 రెగ్యులర్ ప్రాతిపదికన 330 పోస్టు ఔట్ సోర్సింగ్ లో మంజూరు చేసింది. ప్రభుత్వం మంజూరు చేసిన 330 పోస్టులను నాలుగు ఉద్యాన కళాశాలలకు, ఐదు పోలిటెక్నిక్స్ కి మరియు పరిపాలన భవనానికి సర్దుపాటు చేస్తూ ఉద్యాన కళాశాల అనంతరాజుపేట కు ఔట్ సోర్సింగ్ నాన్ టీచింగ్ పోస్టు కేవలం 17 మాత్రమే కేటాయించారు అందులో జె ఎ సి టి -3, మెసెంజర్స్ /అటెండర్స్ -6, స్టోర్ కీపర్ -1, ట్రాక్టర్ డ్రైవర్ -1, ఎలక్ట్రీషియన్ - 1, జిరాక్స్ ఆపరేటర్ -1 మరియు మాలిస్ /గార్డెనర్స్ /అగ్రికల్చర్ వర్కెన్స్ -4 ఉన్నాయి అయితే కె గోపాల్ ఈ కళాశాలకు ప్రిన్సిపాల్ గా వచ్చాక అనేకమందిని వర్క్ కాంట్రాక్టు బేస్ మీద నియమించాడు ఒకే కుటుంబం నుండి కూడా అనేకమందిని నియమించాడు ఆ తర్వాత 2019 లో కె గోపాల్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అవ్వడం 2020 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ లో పనిచేస్తున్న వారిని అప్కాస్ కింద నియమించాలని నిర్ణయించడంతో నిబంధనలను ఏమాత్రం పాటించకుండా కేవలం అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో 50 మందిని అప్కాస్ కింద నియమించాడు. యూనివర్సిటీ కేవలం 17 ఔట్ సోర్సింగ్ పోస్టు కేటాయిస్తే 50 మందిని ఎలా అప్కాస్ కింద నియమించడని అందరూ ఆశ్చర్యపోతున్నారు. దినసరి కూలీలుగా వర్క్ కాంట్రాక్టులో పని చేసేవారిని అందర్నీ అప్కాస్ లో నియమించాడు. కళాశాల పరిసర ప్రాంతాలలో అనేకమంది నిరుద్యోగులు ఉన్నప్పటికీ ఒక్కొక్క కుటుంబం నుండి అనేక మందిని నియమించడం అన్యాయమని పరిసర ప్రాంతాలవారు అంటున్నారు. ఈ నియామకాలలో భారీగా డబ్బులు చేతులు మారినట్లు అందరూ అనుకుంటున్నారు. అంతేగాక గత 2 నెలల్లో ఇదే కళాశాలలో 20 మందిని నిబంధనలకు విరుద్ధంగా నియమించడం జరిగింది.ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ విచారణ జరిపించి కె గోపాల్ పైన తగిన చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు మరియు నిరుద్యోగులు కోరుతున్నారు.




## రాజ్యసభ సభ్యుల ఎన్నికలలో బ్రాహ్మణులకు అవకాశం ఇవ్వండి.

### తె దే పా కు గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం విజ్ఞప్తి.

**డిసెంబర్ 05 జనసముద్రం న్యూస్ :** బ్యూరో చీఫ్ టిజిఏపి. 2024 లో జరిగిన ఏపీ ఎన్నికలలో 90 శాతం బ్రాహ్మణ సమాజం వారు తెలుగుదేశం మిత్రపక్షాలకు తమ ఓట్లు వేశారు తెలుగుదేశం అధికారంలోకి రావాలని పెద్ద ఎత్తున ఆశించారు. బ్రాహ్మణుల కోర్కె నెరవేరినప్పటికీ, తెలుగు దేశం పార్టీ నుండి కనీసం ఒక బ్రాహ్మణ ఎమ్మెల్యే కూడా లేకపోవడంతో బ్రాహ్మణ సమాజం తీవ్ర అసంతృప్తికి గురి అయ్యింది. బ్రాహ్మణ ఎమ్మెల్యే లేని కారణంగా ఏపీ మంత్రి వర్గంలో బ్రాహ్మణులకు ప్రాతినిధ్యం లభించలేదు ఏపీ క్యాబ్ నెట్ లో తమ ప్రతినిధి లేకపోవడంతో బ్రాహ్మణ సమాజం తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి 3 ముగ్గురురాజ్యసభ సభ్యులు ఎన్నికవుతున్నందున వీటిలో ఒక స్థానం బ్రాహ్మణులకు కేటాయించాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ కార్యదర్శి బి. రామాచార్యులు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఏపీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేశారు. సర్వేజనా సుఖినోభవంతు అని ఆశించే బ్రాహ్మణ సమాజానికి శాసనసభ లో అవకాశం ఇవ్వలేకపోయిన తెలుగుదేశం పార్టీ రాజ్యసభలోనైనా బ్రాహ్మణులకు అవకాశం కల్పించాలని బ్రాహ్మణ సమాజం వారు కోరుతున్నారు.

## ప్రతి ప్రయాణీకుడి టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ..

మొదటి పేజి తరువాయి



వైష్ణవ్ బుధవారం తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయాణీకుల కోసం సబ్సిడీపై ప్రతి సంవత్సరం 56,993 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని వెల్లడించారు. వృద్ధులు, గుర్తింపు పొందిన జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన సబ్సిడీని పునరుద్ధరించే అవకాశం గురించి అడిగినప్పుడు వైష్ణవ్ ఈ మేరకు స్పందించారు. ప్రయాణికులకు సబ్సిడీపై రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా రూ.56,993 కోట్లు వెచ్చిస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

### ప్రతి 100 రూపాయలకు

ఈ క్రమంలో ప్రతి రూ.100 ప్రయాణ సేవకు రూ. 54 మాత్రమే వసూలు చేస్తున్నట్లు చెప్పారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వం దేశంలోని చిన్న, మధ్యతరహా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు వైష్ణవ్ వెల్లడించారు. మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపీ ప్రణితి షిండే లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆటగాళ్ల రైలు ప్రయాణంలో సబ్సిడీపై ఒక ప్రశ్న అడిగారు. క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుందని ప్రణితి షిండే తన ప్రశ్నలో పేర్కొన్నారు. ప్రణితి షింద్ అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రి సమాధానమిచ్చారు.

### చిన్న, మధ్య తరహా రైల్వే స్టేషన్ల అభివృద్ధి

ప్రభుత్వం రూ. 56,993 కోట్ల సబ్సిడీని ఇచ్చే రైల్వే ప్రయాణీకులలో క్రీడాకారులు కూడా ఉన్నారని వెల్లడించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వంలో దేశం మొత్తం రోడ్ల ద్వారా అనుసంధానించబడినట్లుగా తెలిపారు. దేశంలోని చిన్న, మధ్యతరహా రైల్వే స్టేషన్‌లను కూడా అభివృద్ధి చేశామని అశ్విని వైష్ణవ్ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇది తెలిసిన నెటిజన్లు తాము రైళ్లలో ప్రయాణం కోసం చెల్లిస్తున్న మొత్తం సబ్సిడీ ద్వారా వస్తుందా అని పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. మరికొంత మంది మాత్రం ప్రత్యేక తరగతులకు చెందిన వారికి మాత్రమే సబ్సిడీ ఇస్తున్నారని అంటున్నారు.

## అదానీ ఇచ్చిన రూ.1,750 కోట్ల ముడుపులపై జగన్ తెలివిగా మాట్లాడుతున్నారు!: షర్మిల

అదానీకి ఏపీ సీఎం చంద్రబాబు భయపడుతున్నారా? ఒప్పందం రద్దులో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? లాంగ్ టర్మ్ డీల్ చేయకూడదని తెలిసినా జగన్ ఎందుకు అమలు చేశారు? జగన్-అదానీ మధ్య ఒప్పందం ఎందుకు రద్దు చేయరు? చంద్రబాబుకు కూడా ఏమైనా డబ్బులు అందాయా? చంద్రబాబు ఒప్పందాలను జగన్ చాలా తెలిగ్గా రద్దు చేశారు. జగన్ ఒప్పందాలను చంద్రబాబు ఎందుకు రద్దు చేయడం లేదు? ఈ నెల నుంచే విద్యుత్ భారాలు ప్రజలపై మోపారు. అక్రమాలన్ని స్పష్టంగా తెలిసినా చంద్రబాబు స్పందించరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ ఒప్పందాలు రద్దు చేయాలని చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్రం జోక్యం చేసుకుని అదానీ, జగన్ మధ్య ఒప్పందాలు రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు కేంద్ర ఈఆర్సీకి (సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిటీ) లేఖ రాస్తున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందాలపై పునఃపరిశీలన చేయాలని ఆ లేఖలో కోరుతున్నామన్నారు.

# ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలి

**రైతులకు,మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్న ఈ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడప నుంచి అమరావతికి తరలించొద్దు**

**ప్రభుత్వాన్ని కోరిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



రాయచోటి – జన సముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,4 ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రైతులకు, కర్షకులకు,మధ్యతగతి ఖాతాదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని,కరవు పీడిత ,వెనుకబడిన ప్రాంతమైన కడపలో బ్యాంకు ఉనికి ప్రాంతీయ అభివృద్ధికి కీలకంగా మారిందన్నారు. గతంలోదేశవ్యాప్తంగా 193 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఉండేవని,2006 లో కేంద్రప్రభుత్వం వాటిని 43గా కుదించడం జరిగిందన్నారు. అంతకుముందు రాయలసీమ గ్రామీణ బ్యాంకు, అనంత గ్రామీణ బ్యాంకు, పినాకినీ గ్రామీణ బ్యాంకులు ఐదు జిల్లాలకు సంబంధించి ఉండేవని, వీటిలలో రాయలసీమ గ్రామీణ బ్యాంకు కు కడప కేంద్రంగా ఉన్న ఈ బ్యాంకు ఉండేదని, అన్ని రంగాలలో ముందస్తులో ఉండడం,ఎక్కువ టర్నోవర్ ఉండడంతో ఆ ప్రాతిపదికన ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుగా మార్చి కడపలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేశారన్నారు.ఇప్పుడు 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను 28 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులుగా కుదిస్తుండడంలో భాగంగా కడపలో ఉన్న ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించాలన్న ఆలోచనలను ఈ ప్రభుత్వం చేస్తోందన్నారు.ఈ ఆలోచనలను ప్రభుత్వం దయవుంచి విరమించు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో ఉన్న 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో నెంబర్ 1 స్థానంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఉందని, 552 శాఖలతో ,రూ 50 వేల కోట్ల టర్నోవర్ తో, రూ 802 కోట్ల లాభాలతో ,రూ 4591 కోట్ల రిజర్వ్ తో వ్యాపారాభివృద్ధిలో మిగతా గ్రామీణ బ్యాంకులకన్నా అగ్రభాగాన ఉందన్నారు.రాష్ట్రంలో ఉన్న 4 గ్రామీణ బ్యాంకులను విలీనం చేస్తున్నందున, ఈ నాలుగు గ్రామీణ బ్యాంకులలో కడపకు సంబంధించిన ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అన్ని రంగాలలో వ్యాపార పరంగా అగ్రస్థానంలో ఉందని,ఇక్కడ 2800 ఉద్యోగులు పనిచేస్తున్నారని,మిగిలిన మూడు గ్రామీణ బ్యాంకుల్లో ఉద్యోగులను కలిపినా అంతమంది లేనందునా,ఏ బ్యాంకు అయితే డిపాజిట్లు, టర్నోవర్ ఎక్కువగా ఉంటే ఆర్థిక శాఖ మార్గదర్శకాల తొలి ప్రాధ్యాన్యత ప్రకారంగా తీసుకోవాలన్న సూచన ఉందని ,దాన్ని పరిశీలన చేసుకుని కడప ప్రధాన కార్యాలయాన్ని యధావిధిగా కొనసాగించాలని ఆయన విన్నవించారు. ఇప్పటికే రాయలసీమ ప్రాంతంలో ఉన్న హైకోర్టు,లా యూనివర్సిటీ, ఎంఎస్ఎంఈ కేంద్రం, గతంలో అనంతపురం నకు రావాల్సిన ఎయిమ్స్ ను , ఇలాగా ఎన్నో రకాలుగా ఇక్కడి వాటిని ఇతర ప్రాంతాలకు తరలించి ఈ రాయలసీమ ప్రాంతాలకు అన్యాయం చేశారని, ఈ ఒరవడిని ఇలా కొనసాగించవద్దని ఆయన కోరారు.వ్యాపారం,టెక్నాలజీ,ఆర్ బి ఐ అనుమతించిన ప్రత్యేకమైన కరెన్సీ చెస్ట్ సౌకర్యం,సొంతభవనాలు ఏపిజిబికే మిగతా వాటికంటే మిన్నగా ఉన్నాయని,కడప లోనే కొనసాగించడం సముచితమన్నారు.2006లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కడపలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయంనకు 50 సెంట్ల విస్తీర్ణ స్థలాన్ని కూడా కేటాయింపులు చేశారని ఆయన గుర్తు చేశారు.2015లో కడప నగరంలోని మరియాపురం వద్ద అన్ని సౌకర్యాలతో భవనాన్ని రూ 15 కోట్లతో నిర్మించార న్నారు. మిగిలిన ప్రాంతీయ బ్యాంకులకు సొంతభవనాలు కూడా లేవన్నారు. ఆంధ్రప్రదేశ్లోని గ్రామీణ బ్యాంకులకు స్పాన్సర్ బ్యాంకు గా కెనరా బ్యాంకు ఉండడం,ఆ కెనరా బ్యాంక్ హెడ్ ఆఫీస్ బెంగళూరులో ఉండడం కూడా కడపకు అడ్వాంటేజ్ గా ఉంటుందని, అలాగే వెనకబడిన రాయలసీమ ప్రాంతానికి ప్రాధాన్యత ఇవ్వడం కూడా చాలా అవసరమన్నారు.ఈ విషయాలన్నింటినీ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని, విలీనం తరువాత ఏర్పడ్డ బోయే రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.



## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

## టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 4బీ–ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సంబేపల్లి మండలానికి చెందిన పి .శేషాద్రి రెడ్డి కి 31వేల రూపాయల సీఎం రిలీఫ్ అండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందన్నారు. ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలకాలం ముఖ్యమంత్రిగా ఉండాలని ఆయనకు ప్రజలందరూ ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించారు .

## వైద్యం అందక బాలుడి ఇక్కట్లు



జన సముద్రం న్యూస్ చింతూరు డిసెంబర్ 04:చింతూరు మండలం చట్టి గ్రామానికి చెందిన తుర్రం.బ్రహ్మయ్య కుమారుడు శివప్రసాద్ వయసు ఆరు సంవత్సరాలు ఆదివారం సాయంత్రం బాలుడు ఊయలు ఊగుతూ కిందపడి చెయ్యి విరిగి చింతూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ అక్కడ స్కాన్ చేసి అదే రోజున రంపచోడవరం కు రిఫర్ చేశారు. రంపచోడవరంలో రెండు రోజుల నుంచి ఎటువంటి వైద్యం చేయకుండా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి కి రిఫర్ చేశారు. అక్కడ కూడా వైద్యం చేయకుండా కాకినాడ ఆస్పత్రికి తీసుకెళ్లండి అని చెప్పడంతో బాలుడి తల్లిదండ్రులు ఇక్కడ అక్కడ తిరగలేక రాజమండ్రి లోనే ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నారు.

# వీర్ల దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తాం

**పల్నాటి చరిత్రను దేశం అంతటా విస్తరింపచేస్తాం**

**పల్నాడు చరిత్ర ఎంతో ఘనమైనది**

**రానున్న ఉత్సవాలు మరింత వైభవంగా నిర్వహించేలా కృషిచేస్తాం**

**పల్నాటి వీరరాధన ఉత్సవాలలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డితో కలిసి పాల్గొన్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి. రవికుమార్**



జన సముద్రం న్యూస్ కారంపూడి డిసెంబర్ 4. పల్నాడు చరిత్ర ఎంతో ఘనమైనదని పల్నాటి చరిత్రను దేశ నలుమూలల విస్తరించేలా కృషిచేస్తామని పల్నాడు జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి. రవికుమార్ అన్నారు. పల్నాటి ఉత్సవాలలో చివరి రోజు అయిన కల్లిపాడు కార్యక్రమంలో అయన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మా నందరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ 900 సంవత్సరాల ఎంతో గొప్ప చరిత్ర కలిగిన పల్నాటి ఉత్సవాల కార్యక్రమనికి నన్ను ఆహ్వానించడం సంతోషించదగ్గ విషయమని అయన అన్నారు. వీరులను స్మరించుకుంటూ చేసే ఉత్సవాలు భారతదేశంలో పల్నాడు జిల్లా కారంపూడిలో నిర్వహిస్తారాని ఆ తరువాత ప్రపంచంలో రోమ్ దేశంలో నిర్వహిస్తారని మంత్రి అన్నారు. సమసమాజ స్థాపన కోసం బ్రాహ్మానాయుడు కులలకు మతలకు అతీతంగా ఆ రోజుల్లోనే సాపంటి భోజనాలను ఏర్పాటు చేసారని ఈ సందర్బంగా ఆయన గుర్తుచేశారు. పల్నాడు యుద్ధం జరిగిన కారంపూడిలోని వీర్ల గుడి అభివృద్ధికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి తో కలిసి త్వరలోనే ముఖ్యమంత్రి, టూరిజం మంత్రిని కలిసి పల్నాడు అభివృద్ధికి మరింత కృషిచేస్తామని ఆయన తెలిపారు. అనంతరం వీరుల దేవాలయం, అంకళమ్మ, చెన్నకేశవ దేవాలయలలో మంత్రి గొట్టిపాటి. రవికుమార్, జూలకంటి. బ్రహ్మానందరెడ్డి తో పాటు కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర. నరసింహరెడ్డి, గిద్ద లూరు ఎమ్మెల్యే ఎం. అశోక్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ చిరుమామిళ్ల. మధు బాబు,పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పల్నాటి ఉత్సవాల సందర్బంగా ఐదవ రోజు జరిగే ఎడ్ల పోటీలను మంత్రి ప్రారంభించారు. అనంతరం జనసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలను మంత్రి గొట్టిపాటి. రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు కుర్రి. శివరెడ్డి, యనుముల. కేశవరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం. లక్ష్మినారాయణ, గోళ్లా. సురేష్ యాదవ్, చప్పిడి. రాము, బోల్నెడి. శ్రీనివాసరావు, మునుగోటి. సత్యం, జనసేన మాచర్ల నియోజకవర్గ సమన్వయకర్త బుసా. రామాంజనేయులు, కర్నా. సైదారావు, టీడీపీ జిల్లా బీసీ నాయకులు గోరంట్ల. నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు కటికల. బాలకృష్ణ, సర్పంచ్ సరస్వతిభాయి బాలునాయక్, తండా. మస్తాన్ జానీ, చిరుమామిళ్ల. శ్రీనివాసరావు, బొమ్మిన. శేషగిరి, జక్కా. వీరయ్య, పలిశెట్టి. రాఘవ, తోట. నరసింహరావు, పలిశెట్టి. కొండా, షేక్. మోదీన్ సా, ఎస్వీఆర్ కృష్ణ, కాసుల. చలమ య్య, భవిరిశెట్టి. రామారావు, కాటంరెడ్డి. నాగలక్ష్మి, మాజీ ఎంపీపి నాగుల్ నాయక్, గాడిపత్రి. పూర్ణ, షేక్. నన్నేసా, కాల్వ. పేరయ్య, కేసానుపల్లి కృష్ణ, జనసేన నాయకులు ఏడుకొండాలు, బీజేపీ నాయకులు శెట్టి. హనుమంతరావు తదితర టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పొంచి ఉన్న ప్రమాదం చెట్టు కొమ్మ రూపంలో

కాశీనగరం అప్పారావు సర్కిల్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 04

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి చెన్నై- హైదరాబాద్ ప్రధాన రహదారిలో ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలు ఉన్న ముక్కా వారి పల్లె సంధ్యా సూపర్ మార్కెట్ ముందర భారీ వృక్షం ఎండు కొమ్మలు బస్సు కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికుల మీద ఏ క్షణమైనా కూలడానికి సిద్ధంగా ఉన్నాయి సంబంధిత అధికారులు తక్షణము చర్యలు తీసుకొని తొలగించాలని ప్రయాణికులు కోరుచున్నారు చిన్నపాటి చెట్టుకొమ్మ ఓ మహిళా ప్రయాణికురాలు పైన పడటంతో భయభ్రాంతులను చెందిన ప్రయాణికులు తక్షణ సంబంధిత అధికారులకు తెలిపి చెట్టు కొమ్మలను తొలగించే కార్యక్రమం చేయాలని ఈ బస్సు స్టేజి నందు ప్రభుత్వ కెనరా బ్యాంక్, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ గ్రామ సచివాలయం ప్రభుత్వ పశు వైద్యశాల టిటిడి కళ్యాణ మండపం పనిచేస్తున్న ఉద్యోగులు వందలాదిమంది విద్యార్థులు ముక్కా వారి పల్లి బస్సు స్టేజి నుండి వారి వారి గమ్యస్థానాలు చేరుకొనుటకు ముక్కు వారి పల్లె బస్సు స్టేజి నందు సంధ్యా సూపర్ మార్కెట్ ముందర వేచియుండు సమయములో ప్రమాదం జరిగే అవకాశం ఉన్నదని సంబంధిత అధికారులు చెట్టు కొమ్మలను తొలగించాలని వేడుకుంటున్నారు.

# ప్రపంచ హిందువులారా ఏకంకండి. రెడ్డి అప్పల నాయుడు వెల్లడి




జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 4 బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను, ఇస్కాన్ స్వామీజీ అక్రమ అరెస్టును నిరసిస్తూ హిందూ జాగృత సమితి ఆధ్వర్యంలో ఏలూరు పాత బస్టాండ్ వద్ద నుండి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు శాంతియుత నిరసన ర్యాలీ కార్యక్రమం లో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ..జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ రెడ్డి అప్పలనాయుడు ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న భౌతిక దాడులు మహిళలపై అత్యాచారాలు పసి కందులని కూడా చూడకుండా నరబలిస్తున్నటువంటి పరిస్థితి మనం చూస్తున్నామని దానికి నిరసనగా ఈరోజు హిందూ జాగృత ఆధ్వర్యంలో ఈ నిరసన ర్యాలీ జరిగింది భారతదేశంలో అన్నిచోట్ల ఈ యొక్క నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి ప్రపంచంలో అందరూ కలిసికట్టుగా ఉంటే ఒక మతం ఇంకొక మతం పై ఎలాంటి దాడులు కరెక్ట్ కాదని ఏదైతే బంగ్లాదేశ్లో జరుగుతున్న దాడులను తక్షణమే ఆపివేయాలని అక్కడ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఐక్యరాజ్యసమితి దీనిపై చర్యలు తీసుకోవాలని అలాగే ఇస్కాన్ టెంపుల్ స్వామీజీని అక్రమ అరెస్టును నిలిపివేయాలని భారతదేశంలో హిందువు బంధువులందరూ నిరసన వ్యక్తం చేస్తున్నారని ,అలాగే ఐక్యరాజ్యసమితి దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు





## ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను పునః ప్రారంభించిన టిడిపి నాయకులు

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 04 ( పామిడి )

పామిడి పట్టణం నందు గత ఐదు సంవత్సరాలుగా కొన్ని అనివార్య కారణాలవల్ల మూతపడిన ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ బుధవారం రోజున గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, ఆయన తనయుడు పామిడి ఇంచార్జ్. గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల తో తిరిగి పామిడి పట్టణ, మండల టిడిపి నాయకులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు కరూర్ శివశంకర్ మాట్లాడుతూ మళ్లీ ఎన్టీఆర్ జల స్రవంతి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా చుట్టుపక్కల ఉన్న నిరుపేదలకు కాలనీ వాసులకు నీరును సక్రమంగా అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ మరియు మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎద్దుల బల ప్రదర్శనకు మూడు బహుమతి రూ. 40000/- అందజేసిన తుపాకులు రత్తయ్య

జన సముద్రం న్యూస్ కారంపూడి డిసెంబర్ 4

పల్నాడు వీరుల ఉత్సవాల సందర్భంలో భాగంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ సేద్య విభాగ ఎడ్ల బల ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత అధ్యక్షులు తుపాకుల రత్తయ్య మూడో బహుమతి రూ. 40000/- లను అందించారు. ఈ సందర్భంగా ఎడ్ల బల ప్రదర్శన కమిటీ సభ్యులు కారంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు తుపాకులు రత్తయ్య ను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తుపాకుల రత్తయ్య మాట్లాడుతూ పల్నాడు వీరుల ఉత్సవాలకు తెలుగు రెండు రాష్ట్రాల నుండి భక్తులు, ఆచారవంతులు పాల్గొని .. ఉత్సవాలను ఐదవ రోజు కల్లిపాడు ఘట్టాన్ని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి , ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. భక్తులకు, ఆచారవంతలకు అన్ని ఏర్పాట్లు అందించడం జరిగిందని తెలిపారు.



## మోక్షిత మొబైల్ షాప్ ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథులుగా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి

కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 04

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం ఉర్లగడ్డ పోడు గ్రామ వాస్తవ్యులు వంకాయల మనోకర్, జ్యోతి గారి ఆహ్వానం మేరకు రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డు నందు మోక్షిత మొబైల్ షాప్ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్%ఙ% రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఏనుగుల వారి నిశ్చితార్థ మహోత్సవం లో పాల్గొన్న రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం

రాయచోటి – జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,4

కడప పట్టణంలోని రాజా రాణి కళ్యాణ మండపం నందు జరిగిన రాయచోటి టౌన్, లక్ష్మీపురం వాస్తవులు టీడీపీ సీనియర్ నాయకుడు విశ్వనాథ్ కుమారుడు "వంశీ –లక్ష్మి సురేఖ" ల నిశ్చితార్థ మహోత్సవంలో పాల్గొని నూతన జంటల శాలువాతో సత్కరించి ఆశీర్వ దించిన రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ "సుగవాసి బాల సుబ్రహ్మణ్యం ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చూసుకోవాలి

చిట్వేలి జనసముద్రం డిసెంబర్ 4

అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం డిసెంబర్ 6వ తేదీ నుండి ప్రారంభమయ్యే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మోహనకృష్ణ తెలియజేశారు ఆయన మాట్లాడుతూ రెవెన్యూ కు సంబంధించి ఏ సమస్యకు సంబంధించి అయినా సరే తమకు సభలలో తెలియజేసి పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు మండలంలో జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు డిసెంబర్ 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు సదస్సులు జరుగుతాయని అన్నారు

## మార్కెట్ యార్డ్ లోని రోడ్లు చెరువును తలపిస్తున్న వైనం



చిట్వేలు జనసముద్రం డిసెంబర్ 4 రైల్వే కోడూరు మండలంలోని మైసూర్ వారిపల్లె గ్రామ పంచాయతీలో ఉండే మార్కెట్ యార్డ్ లో రోడ్లు చిన్నపాటి వర్షం పడిన చెరువును తలపిస్తాయి లక్షలాది రూపాయలు గ్రామపంచాయతీకి మార్కెట్ యార్డు వల్ల వస్తున్న రోడ్లు మరమ్మత్తులు చేయాలని గత ప్రభుత్వం విస్మరించింది ఇప్పటికైనా కూటమి గవర్నమెంట్ మార్కెట్ యార్డ్ రోడ్లను బాగు చేయాలని, స్థానిక జనసేన నాయకులు, వీరేంద్ర, మండి ఓనర్లు స్థానిక రైతులు లారీ ఓనర్లు వేడుకుంటున్నారు



## అంగన్వాడీ కేంద్రంలో బ్రెడ్, బిస్కెట్, చాక్లెట్ లు పంపిణీ

చౌటుప్పల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 4చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో భవాని యూత్ ఆధ్వర్యంలో పాలకుర్ల మంజుల 12 వ వర్ధంతి సందర్భంగా చిన్న పిల్లలకు బ్రెడ్, బిస్కెట్, చాక్లెట్ లను భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు వరగంటి రాజేందర్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవాని యూత్ కన్వీనర్ బొబ్బిల్ల సుభాస్, అధ్యక్షుడు వరగంటి మహేందర్ గౌడ్, చిట్టంపల్లి జగన్, కొక వినోద్, అంగన్వాడీ టీచర్ కాసాని అయిలమ్మ తదితరులు పాల్గొన్నారు.



## పల్నాటి వీరుల తిరునాళ్ళ , కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ కార్యక్రమం

### పులిహోర పంపిణీ కార్యక్రమం నకు ప్రారంభకులుగా జిల్లా యువజన సంఘం, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు, మాజేటి సాత్విక్

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 4. పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో వీరుల తిరునాళ్ళ సందర్భంగా యాత్రికులకు గోల్డ్ మర్చంట్స్ అసోసియేషన్ వారు పులిహోర పంపిణీ సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావు జిల్లా యువజన సంఘం అధ్యక్షులు మాజేటి సాత్విక్ శ్రీ వాసవి అమ్మవారికి, కొణిజేటి రోశయ్య చిత్రపటాలకు పూలదండలు వేసి స్వర్గీయమాజీ ముఖ్యమంత్రివర్యులు రోశయ్యకు నివాళులర్పించి పులిహోర పంపిణీ నిర్వహించడం జరిగినది. ఈ సేవా కార్యక్రమంలో గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కొలిశెట్టి మల్లికార్జున రావు ప్రధాన కార్యదర్శి గొడవర్తి శివరామకృష్ణ, ట్రెజరర్ కజ్జం ప్రసాద్, కోలా సాంబశివరావు, వెలుగురి శేషారావు మరియు గోల్డ్ మర్చంట్ షాప్ సభ్యులు, అన్ని ఆర్యవైశ్య సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

చౌటుప్పల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 4 బుధవారం రోజు పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గౌరవ శ్రీ వెన్ రెడ్డి రాజు గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహిళా సంఘాల సమావేశానికి ముఖ్య అతిథిగా గౌరవ శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు హాజరు అయినారు. ఇట్టి సమావేశంలో చౌటుప్పల మున్సిపల్ పరిధిలోగల మహిళా సంఘ సభ్యులకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఒక కోటి యాభై లక్షల చెక్ మరియువీధి వ్యాపారులకు 25 లక్షల యాభై వేల,రూ చెక్ ని అందచేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు మాట్లాడుతూ..మహిళలు ఆది పరాశక్తి అని, మహిళలు అనుకుంటే ఏదయినా సాధ్యం అని, ఒక మహిళ వలన ఆ కుంటుంబం మొత్తం బాగుంటుంది అని,ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి,వారు ఆర్థికంగా అభివృద్ధి చెందటంలో తొడ్పడుతుంది అని తెలియ చేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గారు మాట్లాడుతూ..మహిళలకు ఇందిరా మహిళాశక్తి ద్వారా మహిళా సంఘాలకు మరియు వీధి వ్యాపారులకు ఋణాలు ఇప్పించి, యూనిట్స్ పెట్టించడం జరిగిందని, మహిళలు అందరు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం ఉపాధి యూనిట్స్ ఏర్పాటు చేసుకోవాలని, మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని,మహిళలు అభివృద్ధి పథంలో నడవాలని తెలియ చేసారు. అదే విధంగా పారిశుద్ధ కార్మికులకు ఏర్పాటు చేసిన ఆరోగ్య శిభిరం గౌరవ ఎమ్మెల్యే గారి చేతుల ముందు ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో కమీషనర్




కె.నరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా డి సి సి బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పబ్బు రాజు, ఉబ్బు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రాసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, పాలక వర్గం సభ్యులు,మేనేజర్ శ్రీధర్ రెడ్డి,మెప్మా టీ ఎం సి శ్రీ మతి బి.కవిత, ఆర్పీలు,సంఘ సభ్యులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు,వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి ప్రతీక రోడ్ల భవనాల శాఖ అధికారులు

చిట్వేలి జనసముద్రం డిసెంబర్ 4 అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి మండలం లో రోడ్ల భవనాల శాఖ అధికారులు సమస్యలు ఉన్నప్పటికీ సమస్యలు పరిష్కరించడం లో పూర్తిగా విఫలమవుతున్నారు ఎంత ప్రమాదకరమైన సమస్యలు అయిన ప్పటికీ కూడా ఏదైనా ప్రమాదం జరిగితే కానీ వారు చర్యలు ఉండడం లేదు ఇటీవల వర్షాలు భారీగా పడి చిట్వేలి రాపూరు సరిహద్దు రోడ్డుపైన భారీ వృక్షాలు విరిగిపడి రోడ్డుకు అడ్డంగా ఉన్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులకు ఆ చెట్లను తొలగించేందుకు కూడా వారు చర్యలు తీసుకోలేదంటే వారు పని పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అర్థం అవుతుంది ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు ప్రజలు కట్టే పన్నుల నుంచి ఇస్తున్నారని నగ్నసత్యం అధికారులు తెలుసుకోవాలి వారు విధి నిర్వహణ పట్ల సమర్థవంతంగా పనిచేసే ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేందుకు కృషి చేయాలి అది వారి బాధ్యత రోడ్ల భవనాల శాఖ అధికారులు మాత్రం నవ్విపోదురుగా నాకేంటి అన్న రీతిలో వ్యవహరిస్తారే తప్ప సమస్యలు పరిష్కారానికి శ్రద్ధ చూపరు చిట్వేలి పట్టణంలో వైయస్సార్ విగ్రహం దగ్గర సర్కిల్లో రోడ్డు గుంతలు ఏర్పడిన ప్రమాదాలు జరిగిన ప్రయాణికులు ఇబ్బంది పడిన చర్యలు తీసుకోరు అలాగే పాత చర్చికి ఎదురుగా రోడ్ల భవనాల శాఖ రోడ్డు పక్కనే ఎండి పోయిన భారీ వృక్షం ప్రమాదాన్ని తలపిస్తూ ఉంటే ఆ వృక్షం ఏ క్షణంలో పడుతుందో అని చుట్టుపక్కల ప్రజలు భయాందోళనలో ఉన్నా కూడా వృక్షం పడని తర్వాత చూద్దాం అన్న రీతిలో ఉంటారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు అలాగే ఫారెస్ట్ చెక్ పోస్ట్ అనంపల్లి దగ్గరస్పీడ్ బ్రేకర్లు వేసి మార్కింగ్ వదిలేయడం వలన రాపూర్ నుంచి వచ్చే ప్రయాణికులు అక్కడ స్పీడ్ బ్రేకర్ ఉంది అని తెలియక అనేక ప్రమాదాల జరిగినాయి వార్తలు పత్రికల్లో వస్తున్నప్పటికీ కూడా చర్యలు తీసుకోకపోవడం ఏంటి అని ప్రజలు తీవ్ర ఆగ్రహ వేషాలు వ్యక్తం చేస్తున్నారు







## గానగంధర్వుడు "ఘంటసాల జయంతి సందర్భంగా అంజలి ఘటించిన కళాకారులు

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4

బుధవారం శ్రీ వెంకటేశ్వర కళామండలి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు రంగస్థల కళాకారుడు తుమ్మల హరినాథ్ గాన గంధర్వుడు ఘంటసాల వెంకటేశ్వరరావు 102 జయంతి సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఘంటసాల జయంతి సందర్భంగా కళాకారులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. మిఠాయిలు పంచిపెట్టారు. ఘంటసాల గానం చేసిన పాటలను ఆలపించారు .ఈ సందర్భంగా తుమ్మల హరినాథ్ మాట్లాడుతూ ఘంటసాల చివరి శ్వాస వరకు తిరుమల శ్రీవారి సేవలో తరించిన మహా భక్తుడు ఘంటసాల అని కొనియాడారు. భగవద్గీత ఆలపించి ప్రతి ఒక్కరి మదిలో చిరస్థాయిగా నిలిచిపోయిన ఆయనను స్మరించుకోవడం మన అందరి అదృష్టం అన్నారు. తెలుగు ఖ్యాతిని ఆయన సుమధుర గానంతో దశ దిశల విస్తరింపజేసిన వ్యక్తి ఘంటసాలని కీర్తించారు.చివరి రోజుల్లో ఆరోగ్యం సహకరించకపోయినా కూడా భగవద్గీతను ఆలపించి చరిత్రలో ఆయన పేరుని సుస్థిరం చేసుకున్నాడని చెప్పారు. కార్యక్రమం లో గాయకులు, చంద్రయ్య, కృష్ణయ్య, తపలిస్ట్ రామాంజనేయులు, రాంబాబు, శ్రీరాములు ,భాస్కర్ రెడ్డి రాజశేఖర్, ,రామచంద్ర , కిషోర్ కుమార్ రెడ్డి కళాకారులు పాల్గొన్నారు.



## కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ పోలూరి



జనసముద్రంన్యూస్, డిసెంబర్ 4.బుధవారం ఏపీ రాష్ట్ర మాజీ ఉమ్మడి ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భం గా ఆయనకు మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నర సింహారావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో అంచెలంచెలుగా తెలుగు వారి గౌరవాన్ని మరింత పెంచిన వ్యక్తి అని కొని యాడారు.





## పల్నాటి వీర్ల దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తాం : మంత్రి గొట్టిపాటి

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 4.

పల్నాడు జిల్లా కారంపూడి లోని వీర్ల దేవాలయం అభివృద్ధికి చేస్తామని ఏపీ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి వట్టిపాటి రవికుమార్ అన్నారు. అలాంటి ఉత్సవాలలో చివరి రోజు అయిన కల్లిపాడు కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పల్నాటి చరిత్రను దేశమంతటా విస్తరింప చేస్తామని, పల్నాటి చరిత్ర ఎంతో ఘనమైనదని చెప్పారు. వచ్చే సంవత్సరం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేలా కృషి చేస్తామని అన్నారు.



## మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు ఘన సన్మానం.

వెల్దండ,డిసెంబర్,05(జన సముద్రం న్యూస్)

కల్వకుర్తి మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్ గా వెల్దండ మండల్ పెద్దాపూర్ గ్రామానికి చెందిన కేశమల్ల కృష్ణ బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వెల్దండ మండలానికి చెందిన రిపోర్టర్స్ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ ని శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందించారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అలంకరించి,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చేర్యాకర్ మాజీ ఉపసర్పంచ్ చంద్రమౌళి,ప్రజా దర్బార్ రిపోర్టర్ బిక్కుమాళ్ళ శ్రీనివాసు, జనసముద్రం న్యూస్ రిపోర్టర్ కేశమోని జంగయ్య, ప్రజాకాంక్ష రిపోర్టర్ ప్రసాదు,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అనంతరం గంగమ్మ తల్లిని దర్శించుకున్న హిందూ శారదా పీఠం దివి క్షేత్రం అరహరిపురం కర్ణాటకస్వామి

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్, జానసముద్రం న్యూస్, డిసెంబర్ 4 స్వయం ప్రకాష్ సచ్చిదానంద స్వామి విచ్చేసి లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గంగమ్మ తల్లికి ఆలయ , అర్చనలు చేసి విశేషంగా వచ్చిన హిందూ భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి ఆశీస్సులు కూడా అందజేశారు ముందుగా అనంతపురం గంగమ్మ తల్లి నిత్య పూజా అర్చనలు కుంకుమార్చనలు, మహిళలకు, గాజులు, పసుపు, కుంకుమ,అందజేశారు శ్రీ అనంతపురం గంగమ్మ తల్లికి, ఆలయ కార్య నిర్వహణ అధికారి, కే శ్రీనివాసులు, చెల్లు గంగరాజు, ఆదిమూలం రెడ్డి శేఖర్ స్వయం ప్రకాష్ సచ్చిదానంద స్వామి వారికి పూర్ణకుంభముతో స్వాగతం పలికారు స్వామి స్వయం ప్రకాష్ సచ్చిదానంద స్వామి, భక్తులకు, రుద్రాక్ష మాలలు, కన్నవాళ్ళు, భక్తి గురించి, చాలా చక్కగా చెప్పినారు, అమ్మవారు మహిమ, మన సనాతన ధర్మం గురించి, చాలా చక్కగా చెప్పినారు, సమాజంలో మన హిందూ ధర్మం గురించి, మన కుటుంబాలు పెద్దవాళ్ళను చాలా గౌరవంగా గౌరవించాలి, అందరూ కలిసికట్టుగా ఉండాలి, మ



## హిందూ ధర్మ ప్రచారం కోసం శారదా లక్ష్మీనరసింహస్వామి పీఠాధిపతి

**- దివ్యక్షేత్రం అరహరిపురం కర్ణాటక**

**- స్వయం ప్రకాష్ సచ్చిదానంద స్వామి**

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4 విచ్చేసి లక్కిరెడ్డిపల్లి మండలం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందుఅభిషేకాలు అర్చనలు చేసి విశేషంగా వచ్చిన హిందూ భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి ఆశీస్సులు కూడా అందజేశారు ముందుగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి ధర్మకర్త కడియాల వెంకట సూర్యప్రసాద్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి నిత్య పూజా అర్చనలు కార్యక్రమాలు చేసేటటువంటి అర్చకులు శ్రీహరిస్వామి స్వయం ప్రకాష్ సచ్చిదానంద స్వామి వారికి పూర్ణకుంభముతో స్వాగతం పలికారు



## వివాహ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యేలు గడికోట మోహన్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి గారి రమేష్ కుమార్ రెడ్డి


రామాపురంరిపోర్టర్ జానసముద్రం న్యూస్డి డిసెంబర్ 4 బండపల్లి గ్రామం, వెంకటరెడ్డి గారిపల్లి నదలూరు నాగశేషరెడ్డి కుమార్తె జాహ్నవి వెడ్స్ చెంగల్ రెడ్డిల వివాహ రిషిప్షన్ వేడుకలకు మాజీ ఎమ్మెల్యేలు గడికోట మోహన్ రెడ్డి , రెడ్డప్ప రెడ్డి గారి రమేష్ కుమార్ రెడ్డి లు పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదిచి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో మార్కెట్ కమిటీ చేర్మెన్ కర్ణపు విశ్వనాధ్ రెడ్డి,ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి జడ్పీటీసి మాసన వెంకటరమణ, కనపర్తి చెన్నారెడ్డి, రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రటరీ సూరం వెంకటసుబ్బరెడ్డి, సర్పంచ్ వెంకట్నారాయణ రెడ్డి,గంగిరెడ్డి,తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షునిగా గడ్డమీది సాయి

జనసముద్రం డిసెంబర్ 04: డిండి :-



నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రానికి చెందిన గడ్డమీది సాయి కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ డిండి మండల అధ్యక్షునిగా ఎన్నికైనట్లు సాయి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ ప్రియతమ నేత,దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆశీస్సులతో,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు సహకారంతో మండల యూత్ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా వారికి మరియు పార్టీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ యువజన విభాగం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.



## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి షష్టి ఉత్సవాలు

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) ద్వార కాతిరుమల, డిసెంబర్ 4: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాలయాల్లో ఎంతో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల, శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ఉపాలయమైన,శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయములో, సుబ్రమణ్య షష్ఠి ఉత్సవాలు ప్రారంభించిన దేవస్థానం, అర్చకులు మరియు వేదపండితుల నడుమ స్వామి వారి , మొదటిరోజు.స్వామి వారిని అమ్మవార్లను పెళ్లికుమారుడు, పెళ్లి కుమార్తెలుగా చేయుట జరిగినది. 4 వా తారీకు నుండి .10 తారీకు వరకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యా నోత్స వాలు ఘనంగా నిర్వహిస్తారు . ఈ కార్యక్రమాలలో భాగంగా. డిసెంబర్ 7 తేదీన శనివారం, రాత్రి 7గంటలనుండి స్వామి వారి కళ్యాణం జరుగుతుంది అని ఆలయ అర్చక స్వామి తెలిపారు .



## పట్లవీడు లో జేబిఆర్ విక్టరీ పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎన్డీయే కూటమి నేతలు

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 4.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని పట్లవీడు గ్రామంలో బుధవారం రాత్రి రచయిత చంద్రశేఖర్ మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురించి రాసిన "జేబిఆర్ విక్టరీ" పుస్తకాన్ని పట్లవీడు గ్రామ ఎన్డీయే కూటమి నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే (టీడీపీ, జనసేన) కూటమి నేతలు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## తెలుగు యువత పెద్దపల్లి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం

జనసముద్రం దిన పత్రిక తెలుగు యువత పెద్దపల్లి పార్లమెంట్ విస్తృతస్థాయి మరియు సభ్యత్వ నమోదు సమావేశం బుధవారం రోజున నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు ఆధ్వర్యంలో గోదావరిఖని గాంధీ నగర్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి విచ్చేసిన తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొగాకు జయరాం చందర్ హాజరు కావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదును గడపగడప చేర్చాలని ప్రతి గల్లీలో టిడిపి జెండా ఎగరాలని మండల స్థాయిలో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి అన్నారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో నేడు 7 నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం లో పలువురి చేరికతో పాటు సభ్యత నమోదును చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్షంలో ఉండి కొట్లాడినప్పుడే మనిషికి విలువ గౌరవం పెరుగుతుందన్నారు.ఈ సమావేశంలో టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మని రామ్ సింగ్, నేన్నెలా ఇంచార్జ్ గణేష్ సింగ్, తాండూర్ ఇంచార్జ్ దాసరి శ్రీనివాస్, పెద్దపల్లి పార్లమెంటు టి ఎన్ టి యు సి అధ్యక్షుడు ముదిగంటి దామోదర్ రెడ్డి, చిటికెల రాజలింగం, పెగడపల్లి రాజనర్సి, బెక్కం వీరేందర్, నా రెడ్డి స్వరాజ్యం, బరిగల కళావతి, చిట్యాల అశ్విని, రోడ్డ బానమ్మ, మాటేటి లక్ష్మి, గుండబోయిన ఓదలు, కనకం పోచమల్లు, సుందిళ్ల స్వామి, వేల్పు కొండ నరసయ్య, కామెర రాజబాబు, పార్టీ సీనియర్ నాయకులు రామగోని గంగాధర్ గౌడ్, గద్దెల నారాయణ, మార్కా ఎంకా గౌడ్, గైని తిరుపతి, నైతం లాలు, ఎండి కాసిం తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే హరీష్ రావు పై అక్రమ కేసు

**- భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు.**



మెదక్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04( జనసముద్రం న్యూస్ ):-ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీష్ రావుపై రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపుతో అక్రమ కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు పత్రికా సమావేశంలో తెలియజేశారు.బుధవారం హత్నూర మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఎదిరించి వందల కేసులు పెట్టిన భయపడకుండా తెలంగాణ కోసం పోరాడిన నాయకుడు హరీష్ రావు అని అలాంటి నాయకుడు రేవంత్ రెడ్డి తాటాకు చప్పుళ్లకు భయపడరని మీరు ఎన్ని కేసులు పెట్టినా, మీ ఎగవేతలను ప్రశ్నిస్తూనే ఉంటామని. ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. కేసీఆర్ నాయకత్వంలో లాఠీలకు, తూటలకు ఎదురొడ్డి నిలిచిన పోరాట సింహం హరిష్ రావు. అలాంటి నాయకుని జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.మాకు ఉద్యమాలు కొత్తకాదు అరెస్టులు కొత్తకాదు,జైళ్ళు కొత్తకాదు ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తే కేసులు పెట్టి హరీష్ రావు టార్గెట్ గా అక్రమ కేసులు నమోదును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు రెడీగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నల్లోల్ల నగేష్, మన్నె దశరథ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

జనసముద్రం న్యూస్ డిసెంబర్ - 4 తొర్రుర్ మండలం గుర్తూరు , గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన మరియు గాలికుంటు వ్యాధుల నివారణ టీకాలు నిర్వహించడం జరిగింది ఈ శిబిరంనకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదు డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ ద్వారా గోపాల మిత్రులు వద్ద అందుబాటులో ఉన్నదని ఈ యొక్క గొప్ప అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది ఈ శిబిరంనకు స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ బి. రాజశేఖర్ గారు పి వి సీ సోమారం, గారు శిబిరానికి వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 148 పశువులు రాగా 22 ఎదుకు రాని, 68 దూడలకు నట్టల నివారణ మందులు 6 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు శిబిరంలో , సోమారం ఏవి శోభారాణి,తొర్రూరు ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ ఎం.అనిల్ ,గోపాల మిత్రులు ఎల్. మురళి కృష్ణ ఎస్. మధు , గ్రామ పాడి రైతులు , సోమేశ్వర్ రెడ్డి , శరత్ రెడ్డి, మధు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది




## అమ్మాపురం గ్రామంలో కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి

జనసముద్రం న్యూస్ డిసెంబర్ - 4

తెలంగాణ మలి దశ పోరాటయోధుడు విశ్వకర్మ ముద్దుబిడ్డ కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా అమ్మాపురం గ్రామంలో మంగళవారం రోజున అంబేద్కర్ చౌరస్తా వద్ద శ్రీకాంతాచారి కి కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ ఏర్పడింది అంటే తెలంగాణ మలి దశ తొలి అమరుడు శ్రీకాంతాచారి మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ ప్రజలు మరువలేరని అని తెలపడం జరిగింది.అగ్నికి ఆహుతి అవుతూ 'జై తెలంగాణ' అంటూ దిక్కులు పెక్కటిల్లేలా నినదించిన పోరాట యోధుడు శ్రీకాంతా చారి అని చెప్పారు అరెస్టును, ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేతను సహించలేక ఆత్మబలిదానం చేసుకున్న తెలంగాణ అమరుడని తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో తన బలిదానంతో కోట్లాది తెలంగాణ గుండెలను కదిలించిన, తన అమరత్వంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన శ్రీకాంతా చారిని ఈ తెలంగాణ గడ్డ ఎప్పటికీ మరువబోదని పేర్కొన్నారు .తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా.. వారి త్యాగాన్ని స్మరించుకుంటూ ఘన నివాళులర్పిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో కోటగిరి సంతోష్. గట్టు రాంబాబు. బూరుగు వీరేష్. పబ్బోజు శ్రీనివాస చారి. పబ్బోజు వెంకటేశ్వర్లు. పబ్బోజు భారత్ రాగి వెంకటరమణ చారి. రవి ప్రవీణ్ శర్మ నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రణవ్ ఆధ్వర్యంలో భారీగా తరలిన హుజురాబాద్ ప్రజలు

### పెద్దపల్లిలో కాంగ్రెస్ యువ వికాస సభకు తరలివచ్చిన యువకులు, రైతులు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి )

ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు తెలుపుతూ,నిరుద్యోగులు, రైతుల గురించి ఆలోచించి అటు నిరుద్యోగులకు భరోసా ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తూ,రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.బుధవారం పెద్దపల్లిలో జరిగిన యువ వికాస సభకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.ఈ సభకు పెద్దఎత్తున హుజురాబాద్ నుండి యువత,రైతులు,కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు.ఈ సభతో కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్ పెరిగింది.నిరుద్యోగులకు యాభై ఐదు వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని,రైతులకు రుణమాఫీ,బోనస్ ఇస్తూ మరింత బాధ్యతగా ముందుకు వెళ్తామనీ ఈ సభ ద్వారా స్పష్టమైందని తెలిపారు.రానున్న నాలుగేళ్లలో మరింత బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు.



## చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి) హుజురాబాద్: చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో ను రాణించాలని మాంటిస్సోరి అకాడమిక్ డైరెక్టర్ విష్ణుమహంతి భరత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నిమ్మటూరి మిథున ఏడవ తరగతి చదువుతున్న మాటూరి అవిఘ్నలు రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో కరీంనగర్ జిల్లా జట్టులో రాణించి విజయం సాధించడం అభినిందనీయమని,వీరు ఈనెల 8 నుంచి 14 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మాండుసర్ లో జరిగే జాతీయ స్థాయి బాలికల అండర్ 14 హాకీ క్రీడా పోటీల్లో ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.అలాగే ప్రతి విద్యార్థి వారిని ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణిస్తూనే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీతాషాజు, డైరెక్టర్స్ షాజూ థామస్, గంద్ర సుధాకర్ రెడ్డి, నూకల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం





## కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ఛిద్రమౌతున్న పాలకుర్తి బతుకు చిత్రం

### -బిజెపి-ఛార్జ్ షీట్ ఆవిష్కరణ

జనసముద్ర న్యూస్ డిసెంబర్ –4పాలకుర్తి కాంగ్రెస్ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సకుటుంబ సపరివార నిరంకుశ కులతత్వ పాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో వైఫల్యాలపై బిజెపి విడుదల చేసిన ఛార్జ్ షీట్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ , నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,పాలకుర్తి, తొర్రూరు,కొడకండ్ల,రాయపర్తి,పెదవంగర మండలాల అధ్యక్షులు దుంపల సంపత్, పల్లె కుమార్,పులిగిల్ల ఉపేందర్, నూనె అనిల్,బొమ్మనబోయిన సుధాకర్, జిల్లా, మండల నాయకులు రచ్చ కుమార్,కమ్మగాని శ్రీకాంత్,కడుదుల నిరంజన్, వడ్లకొండ రవి, భాగాల నవీన్ రెడ్డి,ఎనగందుల శ్రవన్,కాగు నవీన్,ధరావత్ వనిత శ్రీనివాస్,కాసోజు సమ్మయ్య చారి,పబ్బ సంతోష్,పైండ్ల రాజేష్,దేవరాజ్, భాస్కరా చారి, నరసింహ చారి, సోమేశ్వర్, సంతోష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు

జనసముద్రం.ప్రతినిధి పి శ్రీనివాస్:తలకొండపల్లి మండల కేంద్రంలో బుధవారం అక్షర స్కూల్ లో సంగీత దర్శకుడు, గాయకులు శ్రీ ఘంటసాల జయంతిని ఘంటసాల అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గాయకుడు, నాయకుడు మాజీ సర్పంచి మోహన్ రెడ్డి. నేతృత్వంలో అదే విధంగా ఘంటసాల తో పాటు ఆయన అభిమాని రాంపూర్ మాజీ సర్పంచి దామోదర్ రెడ్డి. కి నివాళి అర్పించాండం జరిగింది. ఘంటసాల చిత్ర పటానికి పువ్వులమాలలు వేసి నివాళి అర్పించడం జరిగింది. అదేవిధంగా ఘంటసాల పాటలు, అయన జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ విష్ణువర్ధన్, పాఠశాల కరెస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, గాయకులు చెన్నయ్య, చెన్నకేశవులు,యాదగిరి,తిరుపతి జర్నలిస్ట్ మిత్రులు వెంకట్ రెడ్డి, తిరుపతి,శేఖర్, బాలరాజు అభిమాన సంఘం నాయకులు వెంకటాచారి, నూకం శేఖర్, రాజు, వెంకటయ్య, గోవర్ధన్, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వృక్ష పరిచయం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన వనదర్శిని వృక్ష పరిచయం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు.విద్యార్థులతో కలిసి ఫారెస్ట్ రేంజ్ లో నడుస్తూ విద్యార్థులకు మొక్కల ప్రాముఖ్యతను తెలియజేశారు.విద్యార్థులకు మొక్కల పెంపకం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



## ఆన్లైన్లో పేర్లు లేని గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పేర్లు నమోదు చేయాలి:సిఐటియు

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలని కోరుతూ డిపిఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఆన్లైన్లో పేర్లు లేని గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే పేర్లు నమోదు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతి రెడ్డి,సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడిగా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్మికులుగా ప్రజలకు సేవలు చేస్తున్న ఆన్లైన్లో పేర్లు నమోదు చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆన్లైన్లో పేర్లు లేవనే పేరుతో కార్మికులను తొలగిస్తున్నారని వేతనాలు చెల్లించకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,రాష్ట్ర ప్రభుత్వం పాత లెక్కల ప్రకారంగా జనాభా ప్రాతిపదికన కార్మికులు ఎక్కువ ఉన్నారని సాకుతో తొలగించడం సరికాదని,ఇప్పుడున్న లెక్కల ప్రకారంగా గ్రామాలలో కార్మికులు ఇంకా అవసరమని ప్రభుత్వం అర్థం చేసుకోవాలని ఆన్లైన్లో పేరు లేని గ్రామపంచాయతీ కార్మికుల పేర్లు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని కార్మికులందరికీ ఐడీ కార్డులు ఇవ్వాలని,ఇన్సూరెన్స్ సౌకర్యం ఇన్సూరెన్స్,పిఎఫ్,ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు కల్పించాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం ఈశ్వర్,మండల భిక్షం, బాలరాజు, రాము,ఎల్లయ్య,రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్ట్ వారోత్సవల సందర్భంగా నిఘా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసిన సిఐ బాబూరావు



మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం డిసెంబర్ 2 నుంచి 8వ తేది వరకు జరుగుతున్న మావోయిస్ట్ వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు సిఐ బాబూరావు గంగారం .కోతగూడ మండలాల్లో పటిష్ఠమైన భద్రత .నిఘా ఏర్పాట్లు చేయడం జరిగింది.దీనిలో భాగంగా ఏజెన్సీలో విస్తృతంగా వాహనాల తనిఖీ ఆర్వోపి కల్వర్టు చెకింగ్ చేయడం చేయడం జరిగింది. సంఘావిద్రోహులు వారి కార్యకలాపాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.మారుతున్న కాలానుగుణంగా ఏజన్సీ యువత మంచి ఉన్నత విద్యను అభ్యసించడం ధ్యార మంచి ఉద్యోగ అవకాశాలు పొంది తమ జీవితాలను బాగుపరుచుకోవాలని చుచించారు.దానికి సంబంధించిన ఏ రకమైన సహాయ సహకారాలు అందించడాకైన పోలీసు శాఖ తమకు ఎల్లవేళలా సహకరిస్తుందని చెప్పారు.ప్రస్తుతం యువత డ్రగ్స్ గాంజా .గుడుంబా లాంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని.అదే విధంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి.వాటి బారిన పడకుండా ఉండాలనారు.అలాగే తిర్మలగంది పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి భోజనం అందించాలని కోరారు.ఈ సందర్భంగా యువతకు వాలీ బాల్ కిట్టు పంపిణీ చేశారు. ఏజన్సీలో యువత మంచి నైపుణ్యం ఉన్న క్రీడాకారులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం లేక ఆర్థిక వెసులుబాటు వల్ల వారు సరైన అవకాశాలను అందిపుచుకోలేక పోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉపాధ్యాయులు యువత గంగారం ఎస్ఐ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహణ




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 04: ప్రతినిధిమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథ్ స్వామి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి నేతృత్వంలో వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమం మల్కాజ్గిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సంవత్సరం థీమ్ "టేక్ ద రైట్స్ పాత్: మై హెల్త్, మై రైట్" గా ప్రకటించారు.ఈ కార్యక్రమానికి టీజీఎస్ఏసీఎస్ రాష్ట్ర సంయుక్త డైరెక్టర్ డాక్టర్ పి. ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో ప్రతినిధులు మరియు వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించి, అనంతరం ప్రముఖులతో దీప ప్రజ్వలన కార్యక్రమం జరిగింది, హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. సభలో ప్రసంగించిన డాక్టర్ పి. ప్రసాద్ మాట్లాడుతూ..,హెచ్ఐవీ రోగులను ఎప్పుడూ కరుణతో చూడాలని, మానసిక ప్రోత్సాహం అందించాలని చెప్పారు. గత 14 ఏళ్లలో తెలంగాణలో హెచ్ఐవీ ప్రబలత్వం 0.84% (2010) నుండి 0.44% (2024) కు తగ్గడం ముఖ్యమైన విజయమని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రంలోని 30 ఆర్టీ (ఆంటీ రిట్రోవైరల్ థెరపీ) కేంద్రాలు హెచ్ఐవీ బాధితులకు సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు .అనంతరం డాక్టర్ టి. రఘునాథ్ స్వామి నేతృత్వంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. వివిధ విద్యాసంస్థల విద్యార్థుల నుండి ఉత్సాహభరితమైన స్పందనతో నిర్వహించిన పోస్టర్–మేకింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే, ఉత్తమ సేవలందిస్తున్న ఎన్జిఓలకుమరియు వాలంటీర్లకు అవార్డు ఇచ్చారు. డాక్టర్ శ్రీదేవి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, వోట్ ఆఫ్ థాంక్స్ తెలుపుతూ ప్రసంగిస్తూ, హెచ్ఐవీ/ఎయిడ్స్ పై అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమాలు ముఖ్యమని చెప్పారు. ప్రజలు సత్ఫలితాలను పొందేందుకు ఆరోగ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని, అలాగే హెచ్ఐవీ పై శాస్త్రీయ అవగాహన కలిగిన, సానుభూతితో కూడిన సమాజాన్ని నిర్మించడంలో తమ పాత్ర పోషించాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శోభారాణి (ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, మల్కాజ్గిరి డివిజన్), డాక్టర్ సత్యవతి (ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి, కీసర డివిజన్), డాక్టర్ గీతా ప్రసాద్ (జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్యూహెచ్ఎమ్ %ఉ% సీఈఏ), డాక్టర్ సరస్వతి (జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి), డాక్టర్ పద్మావతి (జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, టిడీ మినీ హబ్‌లు), డాక్టర్ కౌశిక్ (సహాయ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్సీడీ), డాక్టర్ విజయ నిర్మల (వైద్య అధికారి), డాక్టర్ వెంకట్ నరేష్ (సహాయ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్వీబీడీసీపీ) పాల్గొన్నారు.

### బాలల పరిరక్షణ విభాగం మరియు ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో

### గాంధారి ఏకలవ్య పాఠశాలలో మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, అవగాహన సదస్సు




జనసముద్రం న్యూస్ గాంధారి డిసెంబర్ 4 కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు(మోసాలు), బాల్య వివాహాలు, మహిళలపై బాలికలపై జరుగుతున్న హింసలు, వేదింపులు, మానసిక ఆరోగ్యం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశాల పై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తుల నుండి ఓటీపీ లు చెప్పడం గానీ లింక్ లు గానీ ఓపెన్ చేయడం చేయకూడదు అలా చేయడం వల్ల మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న నగదు తస్కరించే అవకాశాలు ఉన్నాయి సైబర్ నేరాల గురించి ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం అని తెలిపారు సైబర్ నేరం వల్ల మోసపోయాను అని తెలిస్తే వెంటనే 1930 కి కాల్ చేసి పిర్యాదు చేయడం లేదా సైబర్ క్రైమ్ వెబ్ సైట్ లో కూడా పిర్యాదు చేయవచ్చు వెంటనే పిర్యాదు చేయడం వల్ల పోయిన డబ్బును తీసుకు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఐ.యస్.ఆర్.డి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షురాలు సోలంకి రవళి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇంకా మహిళలపై దాడులు జరుగుతున్నాయని, ఎప్పుడైతే కుటుంబంలో అన్న చెల్లెళ్ళు గా ఉన్నట్లు సమాజంలో తోటి సోదరి పట్ల అలా వ్యవహరించాలని, తల్లిదండ్రుల పట్ల గౌరవంగా నడుచుకోవడం మంచి నడవడిక పద్ధతులు నేర్చుకున్నట్లు అయితే సమాజంలో మంచి ప్రయోజకులు అవుతారని అదే నడవడికతో పిల్లలు సమాజంలో ఉంటారని తెలిపారు. ముఖ్యంగా ఎప్పుడైతే మహిళలు గౌరవింపబడతారో అప్పుడు సమాజంలోని మహిళలను కూడా గౌరవంగా చూడడం జరుగుతుందని. మహిళల సంరక్షణార్థం ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన వాటిని సరైన సమయంలో ఉపయోగించక పోతే ఇలాంటి నైతిక విలువలు కోల్పోయి మహిళలపై దాడులకు పాల్పడుతారని తెలిపారు. ఒకప్పుడు మహా నగరాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు పట్టణాలకు, మండలాలకు, గ్రామాలకు ఇంటిలోకి వచ్చింది మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు, యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారు ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి భావి భారతం ఆరోగ్య భారత దేశం గా నిర్మిద్దాం అని చెడు అలవాట్లకు వ్యసనాలకు గురి కాకుండా తల్లి దండ్రులు నిరంతరం పిల్లలని పర్యవేక్షించాలని తెలిపారు, సామాజిక మాధ్యమాల వినియోగం నేటి పరిస్థితులలో విపరీతంగా పెరిగిపోయింది విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించేల ఉండాలని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కొనే విధంగా తల్లిదండ్రులు మనోధైర్యం నింపాలని తెలిపారు. బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ మోహన్ మాట్లాడుతూ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి కుటుంబంలోని వ్యక్తులు, బంధువులు మరియు బయటి వారు ఎవరైనా తాకినప్పుడు అసౌకర్యంగా అనిపిస్తే బ్యాడ్ టచ్, అలా ఎవరైనా తాకడానికి లేదు అలా చేయడం తప్పు అని చెప్పాలి అలా జరిగితే మా బాలల పరిరక్షణ విభాగం దృష్టికి తీసుకురావాలని, బాలలకు ఎలాంటి సమస్యలు ఉన్న 1098,కు కాల్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ మోహన్ ఐ.యస్.ఆర్ డి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సోలంకి రవళి, ప్రిన్సిపల్ సురేష్ చంద్ర సెర్వి, సోషల్ వర్కర్ ప్రత్యూష, ఆద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు




జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజాపాలన విజయోత్సవాలు సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా ఈరోజు భువనగిరి పట్టణ 10 మరియు 26వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీలో లో స్థానిక కౌన్సిలర్ ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సానిటేషన్ సిబ్బందితో వార్డులో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పిచ్చి మొక్కలను మట్టి కుప్పలను 13 ప్రాంతాలలో గుర్తించిన వాటిని తొలగించి పరిశుభ్రపరచడం జరిగిందిలిఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్న్ క్ ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ. సంవత్సర కాలంలోనే వేలాది ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ పేద మధ్యతరగతి కుటుంబాలలో ఆనందం వెలుగు నింపిన ఘనత ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదే. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయలేనిది కేవలం 10 నెలలలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారు 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసినారు రైతులకు లక్ష రుణమాఫీ 18 వేల కోట్లతో మహిళలకు బస్సు ఫ్రీ. 500 రూపాయలకే గ్యాస్ 200 యూనిట్స్ వరకు కరెంటు ఫ్రీ మరియు విద్యార్థుల వసతి గృహాలలో.కాస్మెటిక్ మెస్ చార్జీలు పెంచడం కావున కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని అన్నారు వార్డ్ నోడల్ ఆఫీసర్ ప్రసాద్ గారికి మరియు వార్డ్ స్పెషల్ ఆఫీసర్ మంజుల గారికి సానిటేషన్ వర్కర్స్ కు ఘనంగా సన్మానించారు ఈకార్యక్రమంలో 26వ వార్డ్ కౌన్సిలర్ ఈరపాక నరసింహ వార్డు అధ్యక్షులు మొహమ్మద్ అమానతుల్లా బాలేశ్వర్ పిన్నింటి బలరాం రెడ్డి పాలడుగు శేఖర్ క్రాంతి రెడ్డి ఎమ్మెస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రకృతి వైపరిత్యాల నుంచి పర్యావరణాన్ని పరిరక్షించుకుందం

### హరిత మిత్ర అవార్డు గ్రహీత. దైద వెంకన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 4 మహబూబాబాద్ పట్టణ పరిధిలోమంకి బాత్ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడి అమ్మ పేరు తో ఒక మొక్క నాటాలని పిలుపు మేరకు ఏప్రిల్ ఒకటి నుంచి ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ ఆద్వర్యంలో అమ్మ పేరుతో ఒక లక్ష మొక్కలు నాటాలని సంకల్పంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో యాదవ నగర్ కాలానికి చెందిని పిసి అశోక్ నాకు ఫోన్ చేసిన వెంటనే నైటు 10 గంటలకు ట్రాలి ఆటోలో 20 షో మొక్కలు తీసుకెళ్ళి పంపిణి చేశాను.వారు వారి అమ్మ పేరుతో మా ఇంటి లో మొక్కలు నాటుతామనిఅన్నారు.ఇప్పటి వరకు అమ్మ పేరు తో 500 మొక్కలు నాటమని తెలిపారు...... ఈ సందర్భంగా మొక్కల సంరక్షకులు దైద వెంకన్న మాట్లాడుతూ....... అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని సంసక్షించు కోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని. ఈ రోజు మనం ఒక భయంకరమైన వైపరిత్యాన్న చూశామని ఇలాంటి వైపరీత్యాల నుంచి రక్షించుకోవాలంటే అడవుల నరికివేత ఆపాలి. వన్య ప్రాణులను కాపాడాలి. నీటి మరియు వాయు కాలుష్యాన్ని తగ్గించాలి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి.చేతి సంచులను వాడుకోవాలని ఆన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

గురువారం 05,డిసెంబర్,2024

## నేషనల్ అచీవ్మెంట్ సర్వీసు పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో వివిధ పాఠశాలల్లో నిర్వహించిన నేషనల్ అచీవ్మెంట్ సర్వీసు ఎస్సీఆర్టీ పరిశీలకులు గణపతి శర్మ పరిశీలించారు. బొమ్మలరామారం మండలం ఆదర్శ పాఠశాల,కస్తూర్బా గాంధీబాలికలవిద్యాలయం,తుర్కపల్లిమండలంమాదాపుర ం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,యాదగిరిగుట్ట మండలం శ్రీ విద్యానికేతన్ లో జరుగుతున్న పరీక్షలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో



మొబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి పాల్గొన్నారు.

## రావుజి నాయక్ కుటుంబ సభ్యులకు

### పరామర్శించిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు



జనసముద్రం న్యూస్ కామారెడ్డి డిసెంబర్ 4
కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల్ సోమరం పేట్ గ్రామంలో నునావత్ గణేష్ నాయక్ తమ్ముడు నునావత్ రావుజి నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చనిపోయినందున వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి కుటుంబ సభ్యులకు ఓదార్చారు కుమారుడు కుమార్తెలకు భరోసా ఇచ్చారు కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ధైర్యం ఇచ్చారు
కైలాస్ శ్రీనివాస్ రావు వెంట రాష్ట్ర టీపీసీసీ జనరల్ సెక్రటరీ పున్న రెడ్డి. కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాణా ప్రతాప్ రాథోడ్. మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌసిలాల్ నాయక్. బ్లాక్ అధ్యక్షులు గోనే శీను. గ్రామ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## బి ఆర్ ఎస్ నాయకుల అరెస్ట్





జైపూర్:
జనసముద్రం న్యూస్,డిసెంబర్ 4
పెద్దపెల్లి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన యువ వికాసం సభ నిర్వహిస్తున్న తరుణంలో మంచిర్యాల జిల్లా పెద్దపెల్లి జిల్లా బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో తరలించారు అరెస్టు అయిన వారిలో పెద్దపెల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ను జైపూర్ పోలీస్ స్టేషన్లో భీమారం పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ నాయకులు భూక్య రాజ్ కుమార్ నాయక్ వెంకటేశ్వర్లు చెవుల నరేష్ పళ్ళ మహేష్ ఉన్నారు

## నేతకానిమొహర్ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి-: గవ్వల శ్రీకాంత్



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 4
నేతకాని మొహర్ కులస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ 1000 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అవసరమని నేతకాని మహర్ కులస్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం జన్నారంలో ఆయన మాట్లాడుతూ నేతకా ని మహర్ కులస్తులకు సమాన హక్కులు కల్పించాలన్నారు. అలాగే రాష్ట్రంలో 20 లక్షల జనాభా ఉన్న నేతకాన్ని మొహర్ కులస్తుల కోసం ఒక ఎమ్మెల్యే ఎంపీ స్థానాన్ని కేటాయించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం






జనసముద్రం న్యూస్ జైపూర్:
జైపూర్ మండలంలోని బెజ్జాల గ్రామంలో సిసి రోడ్డు పనులు కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ జైపాల్ గౌడ్ ప్రారంభించారు మాజీ సర్పంచ్ జైపాల్ గౌడ్ మాట్లాడుతూ బెజ్జాల గ్రామంలో సిసి రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకపోగా ఐదు లక్షల రూపాయలతో రోడ్డు మంజూరు చేసినందుకు బెజ్జాల గ్రామప్రజలతరపునధన్యవాదాలుతెలుపుతున్నట్టుతెలిపారు ఈ కార్యక్రమంలో బెజ్జల గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఎన్నికలలో

## చల్లని చల్లూరి రాహుల్ విజయం

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి)
గతరెండునెలలకిందటరాష్ట్రవ్యాప్తంగాప్రజాస్వామ్యబద్ధంగా యువజన కాంగ్రెస్ ఎన్నికలలో హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షునిగా 28 మంది పోటీ చేయడం జరిగింది.ఆ ఎన్నికలు ఫలితాలు యువజన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ బుధవారం రోజు విడుదల చేయడం జరిగింది 3228 ఓట్లతో చల్లూరి రాహుల్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడిగా గెలుపొందడం జరిగింది. చల్లూరి రాహుల్ మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు కి,టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జితిప్పారపు సంపత్ కి నాయకులకు కార్యకర్తలకు, ఆ శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఒక ప్రకటనలో



తెలిపారు

## విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి శోభారాణి. విద్యార్థులకు పిలుపునిచ్చారు

జనసముద్రం న్యూస్ సదాశివ నగర్ డిసెంబర్ 4
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు, సమాజం నుండి మాదకద్రవ్యాల నిర్మూలనకు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు అందరూ కృషి చేయాలని కామారెడ్డి సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.శోభారాణి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె కళాశాలలో యాంటీ నార్కోటిక్ బ్యూరో రూపొందించిన గోడ ప్రతుల్ని ఆవిష్కరించి మాట్లాడారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకంగా, మానసికంగా ,ఆర్థికంగా నష్టం జరుగుతుందని తెలిపారు. అందుకు అనుగుణంగా కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఇటీవల మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ జూబ్లీహిల్స్ హైదరాబాదులో జరిగిన యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు నిర్వహించిన సమావేశానికి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి చంద్రకళ.బి హాజరయ్యారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రావణి, ఉదయని, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి చంద్రకళ ,విద్యార్థులతో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ



చేయించారుసాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి శోభారాణి. విద్యార్థులకు పిలుపునిచ్చారు
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు, సమాజం నుండి మాదకద్రవ్యాల నిర్మూలనకు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు అందరూ కృషి చేయాలని కామారెడ్డి సాంఘిక సంక్షేమ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.శోభారాణి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె కళాశాలలో యాంటీ నార్కోటిక్ బ్యూరో రూపొందించిన గోడ ప్రతుల్ని ఆవిష్కరించి మాట్లాడారు.
డ్రగ్స్ వినియోగంతో శారీరకంగా, మానసికంగా ,ఆర్థికంగా నష్టం జరుగుతుందని తెలిపారు. అందుకు అనుగుణంగా కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఇటీవల మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ జూబ్లీహిల్స్ హైదరాబాదులో జరిగిన యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు నిర్వహించిన సమావేశానికి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి చంద్రకళ.బి హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రావణి, ఉదయని, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి చంద్రకళ ,విద్యార్థులతో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు

## విద్యార్థుల సమస్యలపై మంత్రిని కలిసిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్.

దామరచర్ల మండలం.
డిసెంబర్ 4.(జనసముద్రం న్యూస్):
రాష్ట్రంలోని విద్యార్థుల సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ అన్నారు,ఇట్టి విషయమై సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసినట్లుగా తెలిపారు,అనంతరం వారు మాట్లాడుతూ బీసీ విద్యార్థుల విదేశీ విద్యకు సంబంధించి నటువంటి ఓవర్సీస్ స్కాలర్షిప్ అభ్యర్థుల లిస్టు తక్షణమే ప్రకటించాలని గత సంవత్సర కాలంగా పెండింగ్ లో ఉండడం వలన విదేశీ విద్య స్కాలర్షిప్ విద్యార్థులు అనేక మైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించామన్నారు,



అలాగే బీసీ విద్యార్థులకు అమలు చేయబడుతు న్నటువంటి జ్యోతిబాపూలే విదేశీ విద్య ఓవర్సీస్ స్కాలర్షిప్ కు దరఖాస్తు చేసుకున్నటువంటి అభ్యర్థులు అట్టి ఎంపిక కాబడిన విద్యార్థుల లిస్టును తక్షణమే ప్రకటించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆఫీసులచుట్టూతిరుగుతున్నాకానీఇంతవరకుప్రకటిం చకపోవడంబాధాకరమన్నారు,సానుకూలంగా స్పందించిన మంత్రి గతంలో సంవత్సరానికి రెండు విడతలుగా 300 మంది విద్యార్థులకు మాత్రమే ఓవర్సీస్ స్కాలర్షిప్ వచ్చేదని ప్రస్తుతం అట్టి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని దాని కారణంగానే జాప్యం జరుగుతుందని రాష్ట్రంలో ఓవర్సీస్ విదేశీ విద్య స్కాలర్షిప్ కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సంఖ్య రోజురోజుకీ పెరుగుతున్నదని కానీ అర్హుల లిస్టు తక్కువగా ఉందని బీసీ విద్యార్థులకు న్యాయం చేయడం కొరకే వారి యొక్క అభ్యర్థుల సంఖ్యను పెంచుతున్నామని సుమారు సంవత్సరానికి 600 మంది విద్యార్థులకు ఇచ్చే విధంగా మంత్రి కృషి చేస్తామని అన్నట్లుగా త్వరలోనే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు.

## పర్యావరణాన్ని విధ్వాంసం చేస్తుండటం వల్లే సంభవిస్తున్న భూకంపాలు


మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4
మహబుబాబాద్ జిల్లాలో ఇప్పటికైనా విస్తృతంగా మొక్కలు నాటి వృక్షాలుగా సంరక్షించుకోవాలి చెట్ల అక్రమ నరికివేతను, కొండల పిండివేతను అడ్డుకోవడాన్ని అందరూ బాధ్యతగా స్వీకరించాలి నేనుసైతం' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ పిలుపు
సంస్థ ఆధ్వర్యంలో ప్లెకార్డు పట్టుకొని పటణ పురవీధుల్లో ప్రదర్శన మానవుడు తెలిసి తెలిసి చేస్తున్న పర్యావరణ విధ్వాంసాన్ని ఇప్పటికైనా నిలుపకుంటే భవిష్యత్ లో భారీ మూల్యం చెల్లించుకోకతప్పదని 'నేనుసైతం' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి మహ్మద్ సలీమ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం ఉదయం భూకంపం సంభవించిన



నేపథ్యాన్ని పురస్కరించుకొని సంస్థ ఆధ్వర్యంలో "పర్యావరణాన్ని విధ్వాంసం చేస్తుండటం వల్లే భూకంపాలు సంభవిస్తున్నాయి" అనే ప్లెకార్డుతో పట్టణ పురవీధుల్లో తిరుగుతూ ఆమె ప్రచారం నిర్వహించారు.
ఈ సందర్భంగా సలీమ మాట్లాడుతూ..
మానవుడి అత్యాశ కారణంగా అవసరానికి మించి భూవనరులను కొల్లగొడుతుండటంతో పర్యావరణం ప్రమాదం బారిన పడుతుందని అన్నారు. చెట్లను కలపగా, కొండలను కంకర రాళ్ళుగా మార్చి ప్రకృతిని ధ్వంసం చేస్తున్నాడని అన్నారు. మనిషి ఇప్పటికైనా మేల్కొని విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్నిఓయజ్ఞంలా నిర్వహించాలని అన్నారు. తరుచూ జరుగుతున్న వృక్షాల నరికివేతను, కలప అక్రమ తరలింపును అడ్డుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగాస్వీకరించాలని పిలుపునిచ్చారు.
పర్యావరణం విషయంలో మనిషి ఇప్పటివరకు చేసినతప్పులనుసరిదిద్దుకునేవిధంగాఇప్పటినుంచైనా అడుగులు వేయకుంటే ప్రకృతి ఆగ్రహానికి బలికాక తప్పదని హెచ్చరించారు.

## పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వండి..

## ప్రజాప్రతినిధులను కలిసిన గౌడ సంఘాల నాయకులు.







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్ని గౌడ సంఘాలు కలుపుకొని, బహుజన విప్లవ వీరుడు, గౌడ సంఘాలకు స్ఫూర్తి దాత సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు స్థల సేకరణ మరియు అనుమతి ఇప్పించుట గురించి స్థానిక శాసనసభ్యులు భూక్యా మురళి నాయక్ స్థానిక ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు,మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మారెడ్డి, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, మున్సిపల్ సిపిఎం ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య, సిపిఐ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి, మరియు మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లను కలసి మహబూబాబాద్ పట్టణంలో గల కురవిగేట్ నందు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ, స్థల సేకరణ గూర్చి అందరికీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు జేరి పోతుల వెంకన్న గౌడ్, గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ సమ్మెట వెంకన్న గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి ,మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు యమగాని వెంకన్న గౌడ్, గీత పనివారాల సంఘం అధ్యక్షులు నక్క నాగార్జున గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్, ఇరగాని బిక్షపతి గౌడ్ ,కో కన్వీనర్ గాడిపెల్లి శ్రీహరి గౌడ్, గౌడ సంఘాల గౌరవాధ్యక్షులు బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, ముత్యం వెంకన్న గౌడ్ మరియు బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్, గాడిపెల్లి శేఖర్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, లింగాల వీరభద్రం గౌడ్, తండ సందీప్ గౌడ్, బుడిగే భద్రసేన గౌడ్, గద్దం సమ్మయ్య గౌడ్, కుంభం యాదగిరి గౌడ్, జేరిపోతుల గణేష్ గౌడ్, గద్దం విజయ్ గౌడ్, ఉమ్మగాని మధు గౌడ్, మడత వెంకన్న గౌడ్, చిత్తలూరు ఉపేందర్ గౌడ్, నల మాస రవి గౌడ్,శామకూరి కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4
మహబూబబాద్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్, సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఉచితంగా క్యాంపులు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా బుధవారం రోజు మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ, ఈదులపూసపల్లి ఒకటో వార్డులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

ఈ ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా ఒకటవ వార్డు మున్సిపాలిటీ కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి, వినయ్ గౌడ్ హాజరైనారు. ఈ ఈదులపూసపల్లి గ్రామంలో సుమారు 150 మంది ఉచిత కంటి వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో శ్రీసత్య లయన్స్ చారిటబుల్ కంటి హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లయన్ రొయ్యూరు సురేష్, సెక్రటరీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ లయన్ ధారావత్ రెడ్డి నాయక్, పల్లె దవఖాన మెడికల్ ఆఫీసర్, ఎమ్ఎల్ హెచ్.పి డాక్టర్ ఎస్.సౌజన్య, మేనేజర్ ధారావత్ బాలునాయక్, నేత్ర వైద్య సహాయకులు ఆంగోతు అఖిల్ నాయక్, బానోత్ లక్ష్మణ్ నాయక్, పిఆర్ఓ భూక్యా మోహన్ నాయక్, సూపర్వైజర్ వాంకుడోత్ రమేష్ పవర్, ఏఎన్ఎం టీ.సరిత, ఆశా వర్కర్లు ఎం.కరుణ, విజయ, నూర్జహాన్, స్వరూప, మాధవి, రమ్య, రజిత, హలవత్ కమలి, శ్రీపాల్ రెడ్డి, విష్ణు రెడ్డి, మున్సిపాలిటీ సిబ్బంది పాషా, కరుణాకర్, తూల నిర్మల, హలవత్ సునీత, ఒకటో నెంబర్ వార్డు యూత్ సభ్యులు, వెన్నెల, రాజశేఖర్, అనసూయ తదితరులు పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం చేశారు.



# జిల్లాలో డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం పర్యటన

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్.4
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం జిల్లాలో డిజాస్టర్ మేనేజ్మెంట్ కేంద్ర, రాష్ట్ర బృందం సభ్యులు పర్యటించారు. మొదట జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఈ సీజన్ లో వర్షాలు, వరదల వల్ల జిల్లాలో సంభవించిన నష్టాలను, అధికారులు చేపట్టిన సహాయక చర్యలను బృందం సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భారీ వర్షాలు నేపథ్యంలో ముంపు ప్రభావిత మండలాల్లో పంట నష్టంతో పాటు దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వ్యవస్థ వంటివి ప్రాంతాల వారీగా వివరించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం చేపట్టిన సహాయక చర్యలను తెలిపారు. అదేవిధంగా వరద ముంపు ప్రాంతాల ప్రజలకు శాఖల వారీగా అప్రమత్తమై చేపట్టిన తక్షణ చర్యలు, వరదలు లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించిన విధానాలను జిల్లా అదనపు కలెక్టర్ డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం సభ్యులకు తెలిపారు. వరదలసమయంలోసహాయకచర్యలను చేపట్టేందుకు వినియోగించిన భారీ డ్రోన్లు, పుట్టీలు,పడవలు ఇతర పరికరాల గురించి తెలిపారు. వరదలు తగ్గిన తర్వాత నిర్వహించిన పారిశుద్ధ్య పనులు, పోలీసులు, వైద్యశాఖ తోడ్పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందించిన మార్గదర్శకాలను అదనపు కలెక్టర్ వివరించారు.


వరదల వలన వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన నష్టాల అంచనాలను బృందం సభ్యులకు జిల్లా అధికార యంత్రాంగం వివరించింది. అనంతరం కేంద్ర బృందం సభ్యులు జిల్లాలోని వరద ముంపు గురైన మరిపెడ, డోర్నకల్, సీరోలు, చిన్నగూడురు, నెల్లికుదురు మండలాలలోని పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. జిల్లాకు వచ్చిన డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారుల బృందంలో , ప్రవీణ్, రవి, కుషాగ్ర, ఐశ్వర్య, ప్రదీప్ కుమార్, వరుణ్ కాకుడే, సాయిబాబా, పాల్ , ఐ షి ఉన్నారు. జిల్లా నుండి వారికి డి.ఆర్.డి.ఓ మధుసూదన రాజు, ఏ.డి. సర్వే ల్యాండ్ అధికారి నరసింహ మూర్తి, డి.సి.ఓ వెంకటేశ్వర్లు, డి.ఎ.ఓ విజయ కుమారి, డి.హెచ్.ఓ మరియన్న మండల అధికారులు, తదితరులు లైజన్ అధికారులు టీమ్ లీడర్లుగా వ్యవహరించారు.





# ఇంధన్ పల్లి లోభూప్రకంపనలు

జన్నారం రిపోర్టర్ జనసముద్రంన్యూస్,డిసెంబర్ 4
మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని ఇంధన్ పల్లి గ్రామంలో భూ ప్రకంపనలు నమోదయ్యాయి. బుధవారం ఉదయం గ్రామంలో రెండు సెకండ్ల పాటు భూమి ప్రకంపించిందని స్థానికులు తెలిపారు. భూప్రకంపనలు గుర్తించిన ప్రజలు ఇళ్ల నుండి బయటకు వచ్చేశారు.
గతంలో ఎన్నడు లేని విధంగా భూప్రకంపనలు నమోదు కావడంతో గ్రామస్తులు ఆందోళన చెందారు .అలాగే పలుగ్రామాల్లో కూడా భూప్రకంపనలు నమోదయ్యాయని వార్తలు వస్తున్నాయి .ఎటువంటి నష్టం జరగలేదు.



# పోలింగ్ స్టేషన్ల పరిశీలన






జనసముద్రం న్యూస్ జైపూర్:
జైపూర్ మండలంలోని ఇందారం పెగడపల్లి ఎల్కంటి జైపూర్ గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను జైపూర్ మండల ఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ బుధవారం పరిశీలించారు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే అవకాశం ఉన్నదని అన్నారు వారి వెంట ఎంపీ ఓ శ్రీపతి బాపురావు జైపూర్ మండలం విద్యాధికారి శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉదయ్ కుమార్ సుమన్ పావని శ్రీనివాస్ ఉన్నారు

# ఎస్సీ వర్గీకరణ కోసం సంగారెడ్డి చైర్మన్ గారిని కలిసిన..
## - ఎమ్మార్పీఎస్ నాయకులు...





మెదక్ జిల్లా ప్రతినిధి,
డిసెంబర్ 04( జనసముద్రం న్యూస్):-
ఎస్సీ వర్గీకరణ విచారణకై ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించి, బుధవారం రోజు సంగారెడ్డిలో షమీమ్ అక్తర్ చైర్మన్ ఏక సభ్య కమిషన్ గారికి మాదిగ మాదిగ ఉపకులాల జీవన స్థితిగతులపై అధ్యాయం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందజేయాలని కోరుతూ బుధవారం ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ సంగారెడ్డి కలెక్టరేట్లో ఎస్సీ వర్గీకరణ వన్ మెన్ కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అక్తర్ గారికి వినతి పత్రం అందజేశారు, ఇట్టి కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య ఎం ఎస్ ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పుర్ర మహేష్, ప్రతాప్ జాన్ సంగారెడ్డి మెదక్ సిద్దిపేట జిల్లాలకు చెందిన మాదిగ మాది ఉప కులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యలపై ఎమ్మెల్సీ కవిత కి వినతి

శేరిలింగంపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్.4
శేరిలింగంపల్లి దివ్యాంగులు పలు సమస్యలపై ఉద్యమ నేత యూత్ ఐకాన్ అవార్డు గ్రహీత రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకి వారి నివాసంలో వినతి పత్రం అందజేశారు. పింఛన్ పెంపు దివ్యాంగులకి ఆరోగ్య కార్డులు 2016 హక్కు చట్టం పూర్తిస్థాయిలో అమలు అంతోదయ కార్డులు ప్రతి దివ్యాంగుడికి దివ్యాంగురాలికి ఇవ్వాలి మండలాల్లో దివ్యాంగుల సంక్షేమ భవనాలు నిర్మించాలని స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి సబ్సిడీ లోన్స్ ఇవ్వాలని బ్యాక్ లాంగ్ పోస్టులు అన్ని శాఖల్లో భర్తీ చేయాలని దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే విధంగా శాసనమండలి సమావేశంలో దివ్యాంగుల సమస్యల పై మాట్లాడాలని కోరారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దివ్యాంగుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు జరిగాయని దివ్యాంగుల సంక్షేమానికి కెసిఆర్ ఎంతగానో కృషిచేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ. 500 గా ఉన్న పింఛన్ కెసిఆర్ ప్రభుత్వం రావడంతో ఎక్కడ లేని విధంగా ప్రత్యేక రాష్ట్రంలో తొలుత రూ.1500,తర్వాత రూ.3,016 మూడోసారి 4,000 కు పెంచారని గుర్తు చేశారు.

విద్యాలో ప్రతిభవంతులైన దివ్యాంగ విద్యార్థులకు వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా ప్రీ మెట్రిక్,పోస్ట్ మెట్రిక్ ఉపకర వేతనాలు అందించారని పేర్కొన్నారు. అంధ బాలికల కోసం ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఆశ్రమ పాఠశాలలు నిర్వహించారని బుద్ధిమాంద్యం గల విద్యార్థులకు ఉపకార వేతనాలు ప్రత్యేక పాఠశాలల్లో విద్య ఏటా రూ.1,000చొప్పున అందించారని తెలిపారు.

స్వయం ఉపాధి కోసం 50 శాతం సబ్సిడీ రుణాలు,వాహనానికి రూ.30 వేల సబ్సిడీ ఉచితంగా ల్యాప్ టాప్ ఉపకరణాలు దివ్యాంగ విద్యార్థులకు ఉపకరవేతనాలు అందించారని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 25 శాతం సబ్సిడీతో ఉపకరణాలు అందిస్తే..కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక వికలాంగుల సంక్షేమ శాఖబడ్జెట్ రూ. 20 కోట్ల నుంచి రూ. 83 కోట్లకు పెంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ఫకీర్ సాబ్ హబీబ్ వెంకటరమణ మధు మన్యం సాగర్ రవీందర్ రెడ్డి లింగమ్మ నాగమణి ఊర్మిళ ప్రవీణ్ కుమార్ శ్రీనివాసులు రషీద్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సభకు తరలి వెళ్లిన మహిళలు





జనసముద్రం న్యూస్ జైపూర్:
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం కావస్తున్నా తరుణంలో పెద్ద పెల్లిలోతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నయువవికాసం సభకు జైపూర్ మండలంలోని అన్నిగ్రామాల మహిళా స్వయం సహాయక బృందాలలోని సభ్యులను పెద్ద పెల్లి లోజరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకుజైపూర్మండలంఎంపీడీవో గుర్రం సత్యనారాయణ గౌడ్ ఎంపీ ఓ శ్రీపతి బాపూరావు ఐకెపి ఎపిఎం రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులలో తరలించారు

# వచ్చే ఏడాది మార్చి 31 నాటికి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని అన్ని యూనిట్లలో విద్యుదుత్పత్తి ప్రారంభిస్తాం.శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి..

దామరచర్ల మండలం.
డిసెంబర్ 4. (జనసముద్రం న్యూస్):
మండల పరిధిలోని వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో రెండు యూనిట్‌లో విద్యుదుత్పత్తిని ఈనెల7నముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డిప్రారంభించనున్నారు,ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పవర్ ప్లాంట్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,స్థానిక సబ్ కలెక్టర్ నారాయణఅమిత్‌తోకలసి ఏర్పాట్లను పరిశీలించారు, ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను పూర్తి చేసి 4వేల మెగావాట్ల విద్యుత్తును గ్రిడ్డుకు అనుసంధానం చేస్తామని అన్నారు,యాదాద్రి పవర్ ప్లాంట్ స్టేషన్ లోని పవర్ యూనిట్ 2లో అవుతున్న విద్యుత్ ఉత్పత్తిని జాతికి అంకితం చేసే కార్యక్రమం ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరగనుందన్నారు, రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని పవర్ ప్లాంట్ ను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వ చొరవతోనే పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు వేగంగా జరిగాయన్నారు,ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నదని భవిష్యత్తులో కరెంట్ కోతలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందన్నారు.

ఇట్టి కార్యక్రమంలో స్థానిక అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# ఎస్ టి వర్గీకరణకై డిసెంబర్ 6 న జరుగు గంగారం మండల మహా సభలను విజయవంతం చేయండి తుడుం దెబ్బ

మహబూబాబాద్ జిల్లా,డిసెంబర్ 4:
జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం
ఆదివాసీలు దేశవ్యాప్తంగా రాజులకు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జల్.జంగిల్.జమీన్ కోసం ఆదివాసీలు 200 సం.రాలు పోరాడి వేలాది మంది ఆదివాసీలు అనేక మంది ఆదివాసీలు వీరులు కొమరం భీమ్. బిర్సా ముండా రంజీ గోండు మల్లు దొర సమ్మక్క.సారలమ్మ లాంటి అనేక మంది ఆదివాసీలు వీరులు వీర వీరమరణం చెందిన తర్వాతే ఆదివాసీల రక్షణ కోసం భూముల కోసం అనేక రకాల చట్టాలు తీసుకురావడం జరిగింది.

స్వాతంత్ర్యఅనంతరంఆదివాసీలఅమాయకత్వాన్ని.
వెనుకబాటుతన్నని నిరక్షరాస్యత దృష్టిలో ఉంచుకొని ఆదివాసీల అభివృద్ధి కి సంస్కృతి సాంప్రదాయాలకు కాపాడడం.కోసం రాజ్యాంగంలో అనేక రకాల హక్కులు ప్రత్యేకమైన 5వ.6వ షెడ్యూల్ తీసుకురాడవం జరిగింది. 1/59.1/70 చట్టాలను ఆదివాసీల భూముల రక్షణచట్టాలనుతీసుకువచ్చింది.ఆదివాసీల అమ్మాయిలను 2 వ భార్యలుగా.పలు లాభాలు పొడుతున్నారని.ఇలాంటి పలు అంశాలపై చర్చించదానికి డిసెంబర్ 6న మండల మహా సభలను ఆదివాసీ ప్రజలు విజయవంతం చేయాలని అన్ని విధాలుగా సహకరించాలని.గంగారం మండల కమిటీ విజ్ఞప్తి.చేస్తుంది.ఈ కార్యక్రమంలో గంగారం మండల అధ్యక్షులు సువర్ణ పాక వెంకటరత్నం.రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్కా యాదగిరి రవి కిషోర్ సారయ్య యూత్ తదితరులు పాల్గొన్నారు

# నూతన గ్రామా పంచాయతీ కార్యాలయం ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4
మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో రాము తండా గ్రామపంచాయితీ లో నూతన గ్రామాపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవనికీ ముఖ్య అతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మేల్యే డా "భూక్యా మురళి నాయక్
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాము తండా గ్రామ పంచాయతీగా కావాలని కోరుకున్న వ్యక్తిలో మొదటి వ్యక్తిని నేను అని తెలియజేశారు
రానున్న రోజులలో జరిగే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎవరైతే నియమిస్తారు అతన్ని గెలిపించి నాకు బహుమతిగా అందించాలని తెలియజేశారు అదేవిధంగా రాము తండా ను అభివృద్ధి చేస్తానని తెలిపారు..
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోరెల్లి సతీష్, మాజీ మండల్ పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్, మాజీ ఎంపిటిసి భద్రమ్మ మీటు నాయక్, నాకు డైరెక్టర్లు మండల్ నాయకులు,గ్రామ అధ్యక్షులు, గ్రామ నాయకులు యూత్ నాయకులు ,అధికారులు ,కార్యకర్తలు పాల్గొన్నారు



# హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో పడిపూజ హారతి అభిషేకం

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
ధర్మశాస్త్ర శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం నందు, వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు గార్ల ఆధ్వర్యంలో ఈరోజు పడిపూజ దాతల వాకాటి కృష్ణ- కీర్తి దంపతులు పాల్గొన్నారు.హరికిషన్ గురూజీ గురు స్వామి-పుష్పలత దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించినారు, శరత్ బాబు- ప్రమీల దంపతులు( లింగంపల్లి) వాస్తవ్యులు ఇట్టి కార్యక్రమము శ్రీ రాజీవ్ నంబూద్రి మరియు ప్రధాన కార్యదర్శి దిడ్డి సత్యం గురు స్వామి గార్ల ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, ఆర్గనైజింగ్ సెక్రటరీ చీకటిమల్ల రాములు గురుస్వామి, సభ్యులు పోకల సోమన్న,సుగ్గుల చంద్రశేఖర్, ఇరుకుల్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా అన్న ప్రసాద పంపిణీలో 500 మంది బిక్షలిస్వీకరించడం జరిగింది



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా నిఘా ఏర్పాట్లు కట్టుదిట్టం చేసిన సీఐ బాబూరావు

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4



మహాబుబాబాద్ జిల్లా గంగారం మండలం లో డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు జరుగుతున్న మావోయిస్టు వారోత్సవాలను దృష్టిలో ఉంచుకొని ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు సిఐ బాబురావు గంగారం, కొత్తగూడ మండలాల్లో పటిష్టమైన భద్రత మరియు నిఘా ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా ఏజెన్సీలో విస్తృతంగా వాహనాల తనిఖీ, ఆర్ఓపి మరియు కల్వర్ట్ చెకింగ్ చేయడం జరిగింది. సంఘవిద్రోహులు మరియు వారి కార్యకలాపాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఏజెన్సీ యువత మంచి ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా, మంచి ఉద్యోగ అవకాశాలను పొంది తమ జీవితాలను బాగుపరచుకోవాలని సూచించారు. దానికి సంబంధించి ఏ రకమైన సహాయ సహకారాలు అందించడానికైన పోలీస్ శాఖ తమకు ఎల్లవేళలా సహకరిస్తుందని చెప్పారు. ప్రస్తుతం యువత డ్రగ్స్, గాంజా మరియు గుడుంబా లాంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్ జోలికి వెళ్లవద్దని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, వాటి బారిన పడకుండా ఉండాలన్నారు. అలాగే స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు, మంచి భోజనం అందించడం ద్వారా మరింత మంది విద్యార్థులను విద్యకు చేరువ చేయాలని, ఏజెన్సీలో అక్షరాస్యత పెంపొందేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు

# మండల ప్రజలు ప్రభుత్వ సూచనలను పాటించాలి : తహసిల్దార్ అద్దంకి నరేష్.



జనసముద్రం న్యూస్, పినపాక, డిసెంబర్ 4.

తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ భూ ప్రకంపనలు వస్తాయని ఎన్జీఆర్ఐ సూచించిన మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ సూచించారు.పినపాక మండలంలో పురాతన భవనాల్లో ఉంటే వెంటనే ఖాళీ చేయాలని ,గోడలు పీటల బారిన ఇళ్లలో నివసించడం క్షేమం కాదన్నారు. ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటించాలని కోరారు.తాజా భూకంపంతో ప్రజల్లో కొత్త భయం మొదలైందని, ఇంతకాలం వరదలు మినహా ఇతర ప్రకృతి విపత్తులు పినపాక లో కనిపించేవి కావన్నారు. ఇప్పుడు వచ్చింది స్వల్ప భూకంపమే కాబట్టి ఎటువంటి ఆస్తి ప్రాణ నష్టం జరగలేదన్నారు. ఈ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. భూకంపం సంభవించిన సమయంలో చాలామంది కంగారుగా ఇళ్లలోంచి బయటకు వెళ్లడం చేస్తుంటారు. బయట విద్యుత్ స్తంభాలు కూలి కరెంట్ షాక్, వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు ఇలా అనేక రకాల ప్రమాదాలు పొంచివుంటాయి.కాబట్టి భూకంపం వేళ ఇంట్లోనే వుండి ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నం చేయాలి. భూ ప్రకంపనలు గుర్తించగానే మంచి లేదా గట్టి టేబుల్ కిందకు దూరిపోవాలి. బయట వున్నవారు చుట్టు చెట్లు, భవనాలు లేని మైదానం ప్రాంతానికి చేరుకోవాలి. డ్రైవింగ్ లో వుంటే తమ వాహనాన్ని రోడ్డుపక్కన సురక్షిత ప్రాంతంలో ఆపుకోవాలి.పొలాల వద్ద వుండే రైతులు చెట్లకు దూరంగా వుండాలి. భూకంపం ఆగిపోయిన తర్వాత కూడా కొద్దిసేపు అక్కడే వుండాలి. ఎందుకంటే భూమి కంపించడం వల్ల బలహీనపడ్డ చెట్లు ఆ తర్వాత విరిగిపడే ప్రమాదం వుంటుంది. ఇలాంటి జాగ్రత్తలు పాటించడం ద్వారా భూకంపాలనుండిసురక్షితంగాబైటపడవచ్చునివివరించారు

# బిజెపి " బి " టీం గా బి ఆర్ ఎస్ త్వరలోనే విలీనం : గొడిశాల రామనాథం

**- ప్రజా పాలనకు - ఫాం హౌజ్ పాలనకు తేడా ప్రజలే గమనిస్తున్నారు.**

**- సన్నాలకు ఇస్తున్న బోనస్ సన్నాసులకు కనిపించడం లేదా...?**



జనసముద్రం న్యూస్,పినపాక, డిసెంబర్ 4.

కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏడాది పాలన పై బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం మాటలు మాట్లాడుతున్నారని, వరి వేస్తే ఉరే అన్న సన్నాసులు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనను చూసి తట్టుకోలేకపోతున్నారన్నారు.గత ఏడాదికాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనకు, పదేండ్ల బీ ఆర్ ఎస్ ఫాం హౌస్ పాలనకు తేడా ఈ సన్నాసులకు కనబడడం లేదా అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీల అమలులో నాలుగు హామీలు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని, పదేళ్లలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేని బీఆర్ఎస్ పార్టీవే 420 హామీలన్నారు.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బీ ఆర్ ఎస్ నాయకులు అడ్డగోలుగా విమర్శించడం తగదన్నారు.పార్టీ మారారని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కు లేదన్నారు.ఆ పార్టీ నాయకులు అంతా వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకులు కాదా అని ప్రశ్నించారు. మీ పార్టీ అధినేత కే సీ ఆర్ మొదట ఏ పార్టీ నాయకుడో చెప్పాలన్నారు. మరో రెండు నెలల్లో బీజేపీ బీ టీమ్ గా బీ ఆర్ ఎస్ విలీనం అవుతుందని, కేసులు మాఫీ కోసం ఢిల్లీకి కే టీ ఆర్ వెళ్ళడం పై బీ ఆర్ ఎస్ సమాధానం చెప్పాలన్నారు. బీ ఆర్ ఎస్ విలీనం తర్వాత బీజేపీ పార్టీ అధ్యక్షుడు గా ఈటెల రాజేందర్ రానున్నారని తెలిపారు.ఏడాది లోనే 55 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత ను ప్రజలు చూస్తున్నారని, 2017 లో రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానన్న హామీ పై బీఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి వరికి ఇస్తున్న మద్దతుధర , బోనస్ లు ఈ సన్నాసులకు కనబడడం లేదా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ నాయకులు సహేతుకమైన సూచనలతో ప్రజాపాలనకు సహకరించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పినపాక మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకట రెడ్డి, గీద సాయి, బండారు సాంబశివరావు , ముక్కు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం..



మెదక్ జిల్లా ప్రతినిధి, కొల్చారం, డిసెంబర్0 4 (జనసముద్రం న్యూస్ ): ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన. కొల్చారం మండల పరిధిలోని వై మాదాపూర్ లో చోటుచేసుకుంది.. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన తలారి పోచయ్య , 26 సంవత్సరాలు ఈనెల రెండవ తారీకున ఇంట్లో నుండి చెప్పకుండా వెళ్లిపోవడంతో బంధువుల దగ్గర చుట్టాల దగ్గర వెతికిన ఆచూకీ లభ్యం కాకపోవడంతో కొల్చారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆరు సంవత్సరాల క్రితం అప్పాజీపల్లి గ్రామానికి చెందిన మహిళతో వివాహం జరిగింది. పై ఫోటోలో ఉన్న వ్యక్తి ఎక్కడైనా కనిపిస్తే అన్న దుర్గేష్..
9505217978..9908993401.. తెలపాలని అన్నారు.



# వివాహ ఆహ్వాన పత్రిక అందజేత:

డిసెంబర్0 4 (జనసముద్రం న్యూస్ ):

ఈనెల 11వ తేదీన జరిగే తన కుమారుడి వివాహానికి రావాలని వచ్చి ఆశీర్వదించి ఆశీర్వదించాలని పివిఆర్ టీవీ న్యూస్ నైన్ ఛానల్ సీఈవో తాళ్లపల్లి రమేష్ గౌడ్ చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి మంచిర్యాల్ లోని నివాసంలో వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు వారి వెంట పాత్రికేయులు బింగి సుధాకర్ పులి మధునేష్ మెరుగు సతీష్ కుర్ర శ్రీకర్ మాజీ సర్పంచ్ సమ్మయ్య ఉన్నారు

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4



మహాబూబబాద్ జిల్లా లో దేశవ్యాప్తంగా విద్యార్థుల అభ్యసన ఫలితాలు అభ్యసన స్థాయిలు ఏ విధంగా ఉన్నాయి తెలుసుకోవడం కోసం చేపట్టిన నాస్ సర్వే జిల్లాలో రాండమైజేషన్లో ఎంపిక కాబడ్డ 73 పాఠశాలలు 88 తరగతులు(3,6&9) ఏ రకమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది అని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు.
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు మరియు ఉన్నతి కార్యక్రమాల ఆధారంగా విద్యార్థులయొక్కఅభ్యసన ఫలితాలు మెరుగుపరచడం కోసం 2021 నుండి తీవ్రమైన కృషిచేసి మూడు మాక్ టెస్ట్ లు నిర్వాహనతోపాటు ఎస్సీఈఆర్టీ పరాక్ పేపర్ ను విద్యార్థులతో సాధన చేయించడం జరిగింది గతంలో జరిగినటువంటి పరీక్షలో విద్యార్థులు ఎదుర్కొన్నస మస్యలన్నింటిని అధిగమించడం కోసం ఎస్ సి ఆర్ టి వారు ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక నిర్వహించి అన్ని పాఠశాలల్లో మెరుగైన ఫలితాల కోసం అహర్నిశలు పాటుపడ్డారనీ తెలిపారు.
నాస్ సర్వే నిర్వహణలో భాగంగా డిస్టిక్ లెవెల్ కోఆర్డినేటర్ బాలాజీ మరియు అసిస్టెంట్ డిస్టిక్ లెవెల్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ఆజాద్ జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ విజయకుమారి అదే విధంగా సదయ్య, మహేష్ డి ఎల్ ఎం టి పలు పాఠశాలను సందర్శించి పరిశీలించడం జరిగింది.
ఈ సందర్భంగా 132 ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లు సర్వే నిర్వహించేటప్పుడు ఏవైనా సమస్యలు ఆటంకాలు ఏర్పడ్డ ఒక వార్ రూమ్ ఏర్పాటు చేసి త్వరితగతిన ఆ సమస్యలకు సమాధానాలు అందించే విధంగా పరీక్ష సజావుగా సాధే విధంగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది .
ఈ సర్వే నిర్వహించడం కోసం ప్రత్యేకంగా సీబీఎస్ఈ నుండి ప్రతి పాఠశాలకు ఒక అబ్జర్వర్ని 73 మందిని కేటాయించడం జరిగింది. సర్వే అంతా కూడా వారి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.
ఈ సర్వేలో పాల్గొన్న విద్యార్థుల సంఖ్య 2226 కాగా ఉపాధ్యాయులు 286 ప్రధానోపాధ్యాయులు 73 పాల్గొన్నారు .

# ప్రజా పరిపాలననా...? ఫ్యాక్షనిస్టుల పాలననా...? : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...

కూకట్ పల్లి ప్రతినిధి
జనసముద్రం న్యూస డిసెంబర్ 04



గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజ్ గిరి బిఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్బంగా మాజీ మంత్రి హరీష్ రావు పై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ....**


కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది. ఈ సంవత్సర కాలంలో 420 అబద్ధపు హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారు.
రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్నారు. కానీ ఏడాది పూర్తయ్యినా ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు.
ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయమని ప్రశ్నిస్తే.. రేవంత్ ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతున్నారు.
ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి హరీశ్‌రావు కేసులు నమోదు చేయడం సరికాదు.
ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు అవతలి వ్యక్తి ఎవరూ? వారి చరిత్ర ఏంటి, విశ్వసనీయత ఏంటీ అని పోలీసులు ఆలోచించాలి.
చక్రదర్‌గౌడ్ అనే చీటర్ వెళ్లి కేసు పెడితే.. ఎలాంటి ఆధారాలు లేకున్నా హరీశ్‌రావు లాంటి వ్యక్తిపై కేసు నమోదు చేస్తారా?
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే.. తప్పుడు కేసులు పెట్టడం హాస్యస్పదం.మేము కూడా కేసులు పెడతాం.. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా?
కొడంగల్ నియోజకవర్గంలోని కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి తన చావుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన సోదరులే కారణం అని నోట్ రాసిపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. కానీ పోలీసులు ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు.
లగచర్లలో గిరిజనులను ఇబ్బందులకు గురిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయలేదు.
ముఖ్మమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను బుల్డోజర్లు ఎక్కిస్తాం అని అంటున్నా పోలీసులు కేసులు నమోదు చేయడం లేదు.
100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కాదా...
రైతురుణమాఫీ,రైతుబంధు,వృద్ధులకు, వికలాంగులు పింఛన్,మహిళలు2500,కేసీఆర్‌కిట్లు,నిరుద్యోగుల కు భృతి, 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అవన్నీ ఎందుకు ఇవ్వడం లేదని మాజీ మంత్రి హరీశ్ ప్రశ్నిస్తే.. వాటికి సమాధానం చెప్పలేక, తప్పుడు కేసులు పెడుతున్నారు.
కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వకుండానే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే మాజీ మంత్రి హరీశ్‌రావుపై కేసు నమోదు చేశారు.
బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక, ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ప్రజలకు మౌళిక సదుపాయలు కల్పించలేక కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చతికల పడిపోయారు.
బీఆర్ఎస్ పార్టీ నేతల గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.

**ఫోన్ ట్యాపింగ్‌కు హరీశ్‌రావుకు ఎలాంటి సంబంధం లేదు.**

బీఆర్ఎస్‌పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పలేకనే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు.
తక్షణమే మాజీ మంత్రి హరీశ్ రావుపై పెట్టిన బూటకపుకేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం

# అలరించిన భజనలు-రామక చంద్ర మౌళి వర్ధంతి

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4:
కోహెడ (కోహెడ ప్రసాదరావు)





సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రంలోని రామక రవీందర్ స్వగృహంలో ఆయన తండ్రి రామక చంద్రమౌళి ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం నిర్వహించిన భజనలు అలరించాయి.
పట్టణం లో ప్రముఖ పురోహితుడిగా ప్రసిద్ధి పొందిన బ్రహ్మశ్రీ రామక చంద్రమౌళి శర్మ గత సంవత్సరాలు మార్గశిర శుద్ధ పంచమి రోజున శివైక్యం చెందారు. ఈ సంవత్సరం బుధ, గురువారాలలో ఈయన సంవత్సర విమోఖము, ప్రథమ సంవత్సరీకం సందర్భముగా సంప్రదాయ వైదిక కార్యక్రమాలలో భాగంగా బుధవారం రోజున సాయి ఆధ్వర్యంలో భక్తమండలి ఆధ్వర్యంలో భజనా కార్యక్రమాలు నిర్వహించారు.
స్వర్గీయ రామక చంద్రమౌళి ఉన్నత గతులు పొందాలని భగవంతుని కీర్తిస్తూ నిర్వహించిన భజనలు అలరించాయి. కుటుంబ సభ్యు లు రామక రవీందర్ శర్మ, మోహన్ శర్మ, జ్యోత్స్న, శ్రీఫణి-నితిన్, శ్రీకరి, శ్రీనిధి, సాత్విక్, భూజాత లతోపాటు గ్రామ ప్రముఖులు కొత్తపల్లి అశోక్, మాజీ జెడ్పిటిసి భీలు నాయక్, రిటైర్డ్ ఎంపీడీవో కైలాసం ల తో పాటు సాయి భక్త మండలి హుస్నాబాద్ మహిళలు దొడ్డి లక్ష్మి, డాక్టర్ శ్రీధర్ రావు, సత్య సాయి మందిర్ కన్వీనర్‌రవీందర్,కుమార్, బండారి రాజేశం,తదితర బాధ్యులు పాల్గొన్నారు.

# పాఠకుల సంఖ్యను పెంచే విధంగా అన్ని రకాల గ్రంథాలను అందుబాటులో ఉంచుతాం

**- గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి...**

**- ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా సువాసిని రెడ్డి...**

మెదక్ జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 04
( జన సముద్రం న్యూస్):–





మెదక్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి కొల్చారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయంలో పాఠకుల సంఖ్య తగ్గిపోవడానికి గల కారణాలను గ్రంథాలయ సిబ్బందిని అక్కడున్న పాఠకులను అడగడంతో గ్రంథాలయంలో తెలుగు దినపత్రికలు మాత్రమే ఉంటున్నాయని వీటితోపాటు ఆంగ్ల దినపత్రిక కూడా గ్రంథాలయం కు వచ్చే విధంగా చూడాలని అంతేకాక పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కొరకు పలు పోటీ పరీక్షల గ్రంథాలను అందుబాటులో ఉంచే విధంగా చూడాలని పలు పాఠ్యాంశాలకు సంబంధించిన కఠినమైన పదాల అర్థాలు తెలుసుకోవడానికి నిఘంటువులను ఉండేవిధంగా చూడాలని గ్రంథాలయ చైర్మన్ సంస్థ సుహాసిని రెడ్డిని కోరారు.
ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ
గ్రంథాలయంలో అన్ని రకాల వసతులు ఉన్నాయని పాఠకుల సంఖ్య పెరిగే విధంగా అన్ని రకాల గ్రంథాలను అందుబాటులో ఉంచుతామని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువత కొరకు పోటీ పరీక్షలకు సంబంధించిన గ్రంథాలతో పాటు ఆంగ్ల దినపత్రికను కూడా అందుబాటులో ఉంచే విధంగా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, చింతల బాలరాజ్, ఆశన్నగారి శ్రీశైలం, శంకర్, ఆయుబ్, గద్దం రాములు, తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్త తీసుకోవాలి..

## - మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి...

మెదక్ జిల్లా ప్రతినిధి ,
డిసెంబర్ 04( జనసముద్రం న్యూస్ ):–
కొల్చారం రోడ్డు ప్రమాదాలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రూరల్ సిఐ రాజ్ శేఖర్ రెడ్డి అన్నారు. కొల్చారం పోలీస్ స్టేషన్ ను బుధవారం నాడు సీఐ రాజ్ శేఖర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సిఐ రాజ్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారి 765 డి పైన తరచుగా జరిగే ప్రమాదా ప్రాంతాలైన కిష్టాపూర్, కొల్చారం, లోతు వాగు ప్రాంతాలను రోడ్డు భద్రతా వారితో పరిశీలించడం జరుగుతుందని భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని






పోతంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పనితీరును పరిశీలిస్తామని అన్నారు. ఆయన వెంట ఎస్సై మహమ్మద్ గౌస్, ఏఎస్ఐ తారా సింగ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలు బూటకపు మాటలు నమ్మి మోసపోయిన ప్రజలు

## తిరిగి మళ్లీ గులాబీ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం డిసెంబర్ 04 శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ డివిజన్లో ఉద్యమకారులు శ్రీకాంత్ మరియు కూకట్ పల్లి డివిజన్ మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణతో పాటుగా 50 మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీలోకి స్వాగతించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మోసపూరిత హామీలతో పేద ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలమైన ఇప్పటివరకు



పెన్షన్లు పెంచలేదని అందించాల్సిన సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా సంవత్సరం ముగిసిందని ప్రభుత్వం విజయోత్సవ సభలు చేసుకుంటున్నారు. ప్రజలకు ఏమి చేశారని ఏ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని సంబరాలు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రశ్నించారు. ఈ ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకొని ఉద్యమకారులు ప్రజలు తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాబోయే రోజుల్లో మళ్లీ వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ రంగారావు, ఎర్రబెల్లి సతీష్ రావు,సింగం శ్రీకాంత్ నరసింగ్ రావు , విష్ణు , రషీద్ రాము షాదుల్లా రవీందర్ బాలరాజు యాదవ్ రబ్బానీ నరేందర్ రెడ్డి సాజిద్ రాంబాబు ,వెంకట్ రావు, షరీఫ్ హమీద్, కలీం , సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి కి ఘన సన్మానం

**- ప్రిన్సిపాల్ సేవలు మరువలేనివి**
**- టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు**

జనసముద్రం న్యూస్ : డిసెంబర్ 4
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
తెలంగాణ సాంఘిక సంక్షేమ పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలురు గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ జి దేవేందర్ రెడ్డి చిలుకూరు సి ఓ ఇ కి బదిలి కాగా ఈ సందర్భంగా టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి దార మధు, గురుకుల పూర్వ విద్యార్థి, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సేవా రత్న అవార్డు గ్రహీత మొగురం రమేష్, టి జి పి ఏ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, పేరెంట్స్ కమిటి చైర్మన్ సిలుములు సంజీవ్ లు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. ఆనంతరం టి




జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు, మొగురం రమేష్ లు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ గా దేవేందర్ రెడ్డి వచ్చిన నాలుగు నెలల కాలంలో పాఠశాల కళాశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దారనీ అన్నారు. పిల్లలకు సరైన క్రమశిక్షణ, తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పిల్లలకు ఆర్వో వాటర్ ప్లాంట్ ను రిపేర్ చేయించారు. సపరేట్ ట్రాన్స్ ఫర్మర్ పెట్టించారు, రెంట్ బిల్డింగ్ అయినప్పటికి ఓనర్ తో మాట్లాడి పిల్లలకు సరిపడే రూమ్స్ కట్టించారు, ఇంటర్మీడియట్, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు విద్యపై ప్రత్యేక శ్రద్ధ ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని అన్నారు. పెంచిన మెనూ ను సక్రమంగా అమలు చేస్తున్నారనీ పాఠశాల కళాశాల రూపురేఖలే మార్చడం హర్ష నీయమని పేరెంట్స్ కమిటిఅన్నారు.

ఇంచార్జి ప్రిన్సిపాల్ గా ఏం కృష్ణమాచార్యులు బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటి ఉపాధ్యక్షులు, టి జి పి ఏ జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి దేవి రాజేందర్, పేరెంట్స్ కమిటి ఉపాధ్యక్షురాలు దొడ్డే శోభారాణి, మీడియా ఇంచార్జులు కాంపెల్లి మల్లేష్, లంక దాసరి భాస్కర్, కార్యవర్గ సభ్యులు సంధ్య, అంజనీ కుమార్, ఏలమదాసరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పల్నాటి వీరుల తిరుణాల సందర్భంగా 3000 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ

## కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి

**దాతల సహాయంతో శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో**

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 4.
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం లో గాంధీ బొమ్మ సెంటర్లో పల్నాటి వీరులు తినాల సందర్భంగా 3000 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ దాతల సహాయంతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం నకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, గుంటూరు తూర్పు శాసనసభ్యులు నజీర్ అహ్మద్, పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ్ కొబ్బరికాయలు కొట్టి అన్నదానం ప్రారంభించడం జరిగినది.

నారాయణ సేవ అన్నదాన కార్యక్రమంలో వ్యాపార వర్గాల అసోసియేషన్లలు వారు, అన్నదానమునకు



సహకరించిన దాతలు,శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, అన్ని ఆర్యవైశ్య సంఘాల సభ్యులు, వాసవి క్లబ్, శ్రీ వాసవి సేవాదళ్ మహిళా కమిటీ, శ్రీ వాసవి



మహిళా కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, కారంపూడి మండల,పట్టణప్రజలు,కారంపూడిమండల మరియు పట్టణ ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిని చంపడం హేయమైన చర్య: ఏపియుస్




రాయచోటి, జనసముద్రం న్యూస్ డిసెంబర్,4
ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంద నరసింహులు కే రమణారెడ్డి మాట్లాడుతూ రాయచోటి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి నందు
సి . ఎస్.యేజీయా స్ అహ్మద్ అయిన

ఉపాధ్యాయుడు చనిపోవడంఏమైనా చర్యని ఉపాధ్యాయులకే రక్షణ లేకుండా పోయిన సమాజంలో సమాజం ఎటు పోతుందో తెలియని పరిస్థితి అనీ ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని స్వేచ్ఛగా విధులు నిర్వహించే పరిస్థితి లేకుండా పోయే ప్రమాదం ఏర్పడి ఉందని దీనిపైన ప్రభుత్వం స్పందించి కఠినమైన చట్టాలు చేసి ఉపాధ్యాయులు రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఆ ఉపాధ్యాయ కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా శాఖ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నివాళులర్పిస్తోంది మరొకరికి ఈ విధంగా జరగకుండా కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# కంగ్టి మండల్ యూత్

## కాంగ్రెస్ అధ్యక్షుడిగా కాలే రాజు..!



కంగ్టి ప్రతినిధి
జన సముద్రం డిసెంబర్04
కంగ్టి మండల్ గ్రామానికి చెందిన కాలే రాజు బుదవారం సాయంత్రం విడుదలైన యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించారు. ఓటేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తామని అన్నారు.

# ఇష్ట రాజ్యాంగ తవ్వకాలు పట్టించుకోని అధికారులు






మేడ్చల్ మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ ప్రతినిధి :
గత మూడు రోజుల నుంచి గోదాం నుండి ఎల్లారెడ్డి గూడ వెళ్లే రోడ్లో పైప్ లైన్ రోడ్డు తవ్వడం జరిగింది. దీనివల్ల వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు తిరిగి వన్ కిలోమీటర్ నుంచి యు టర్న్ చేసుకొని రాధికవైపు సైనిక సైనిక్పురి వైపు వెళ్లడం జరుగుతుంది. తక్షణమే అధికారులు స్పందించి ఇది ప్రైవేట్ వ్యక్తులు చేస్తున్నారా గవర్నమెంట్ అధికారులు చేస్తున్నారా దీనిపై స్పందించి అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని వాహనదారులు తీవ్ర ఇబ్బంది చెందుతున్నారు...


# సెల్ ఫోన్ కు బానిస అవుతున్న యువత

మెదక్ జిల్లా ప్రతినిధి,
డిసెంబర్ 04 (జనసముద్రం న్యూస్):–
నేటి సాంకేతిక యుగంలో చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకూ సెల్ ఫోన్ వల యంలో చిక్కుకుపోయారు. డబ్బు లావాదేవీలతో సహా వినోదానికి,కాలక్షేపానికి ఇలా అన్ని అంశాలతో సెల్ ఫోన్ ముడి పడిపోయింది.

ఫోన్ అందరినీ కట్టుబాని సలుగా మార్చుకుంది.

ఉదయం నుంచి రాత్రి నిద్రపోయే వరకూ తనపై ఆధారపడేలా మలుచు కుంది. యువతీయు వకులు, విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్‌ఫోన్లను పెట్టుకొని పొద్దస్తమానం వాటితోనే కాలక్షేపం చేస్తున్నారు. గంటల కొద్దీ చాటింగ్ చేస్తూ సమయాన్ని వృథా చేస్తు న్నారు. సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు.ప్రత్యక్ష ఫ్రెండ్స్ కంటే ఆన్ లైన్ మిత్రులే ఎక్కువగా ఉంటున్నారు. మానవ సంబంధాలుతక్కువైకేవలంహాయ్,బాయ్‌పలకరింపులతోనే సరిపెడుతున్నారు.

అతిగా ఫోన్ వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటి చూపు మందగించ డమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో



సృజనా త్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువ వాడితే అంత మంచిదని, 8 ఏళ్ల లోపు పిల్లలకు ఫోన్లు ఇవ్వకపోవడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రజా పాలన విజయోత్సవాలకు విస్తృత ఏర్పాటు చేయాలి



యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.04,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:– తెలంగాణలో ప్రజా పాలన ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.విజయోత్సవాల్లో ఈనెల 7న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజా కళాయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నారు.

# హోప్ స్టెప్స్ ఫౌండేషన్ సేవలను కొనియాడిన డి.ఎస్.పి తిరుపతిరావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 4
మహబుబాబాద్ కేంద్రానికి చెందిన హెూప్ స్టెప్స్ ఫౌండేషన్ ఆద్వర్యం లొ టౌన్ డి.ఎస్.పి తిరుపతి రావు ముఖ్య అతిథిగా.గార్ల మండల చెందిన దివ్యాంగ బాలికైన గ్రేష్మ కు వీల్ చైర్ అందించారు.

పుట్టుకతోనే వికలాంగురాలైన గ్రీష్మ కుటుంబ సభ్యులు ఫౌండేషన్ ను సంప్రదించగా వారు దాత అయినటువంటి హైదరాబాద్ కు చెందిన మాస్టర్ వి.వి సుజిత్, వివి సురక్ష , డి ధార్షిక్ లు స్పందించి హెూప్ స్టెప్ ఫౌండేషన్ వారు డిఎస్పీ తిరుపతిరావు చేతులమిదిగా వీల్ చైరు అందించారు.అంతర్జాతీయ వైకల్యాలున్న వ్యక్తుల దినోత్సవం, ప్రపంచ వైకల్యాలున్న వ్యక్తుల దినోత్సవం డిసెంబర్ 3న ప్రపంచవ్యాప్తంగా పాటిస్తారు. ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా మంచి విషయం అని



అన్నారు.

ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ సర్వయ్య రూరల్ ఎస్.ఐ దీపిక ఎస్సై పి ఆర్ ఓ కుశల్ పౌండేషన్ అధ్యక్షులు నాగవెల్లి శ్రీనివాస్ మరియు సభ్యులు దుగ్గి రమేష్, బానోత్ నూతన్ తదితరులు పాల్గొన్నారు

# పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. మండలంలోని గుమ్లాపూర్ సాంబయ్యపల్లె గ్రామాలలో బుధవారం పీవీ నరసింహారావు పశు వైద్య కళాశాల కోరుట్ల, జిల్లా పశు వైద్యశాల, పశువర్ధక శాఖకరీంనగర్ ఆధ్వర్యంలో 'జాతీయ సేవా పథకంలో' భాగంగా నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరిమహేష్ ముఖ్య అతిథిగా వచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాలలోని రైతుల పశువులకు, పరీక్షలు నిర్వహించి వివిధ రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్, మండల పశు వైద్యాధికారి శశికాంత్ రెడ్డి, గుమ్లాపూర్ డైరీ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ రెడ్డి, సెక్రటరీ రఘుపతి రెడ్డి, కోరుట్ల కాలేజ్ డాక్టర్లు జగన్మోహన్ రెడ్డి, నాగరాజు, ప్రియాంక, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం డాక్టర్లు శ్రీకాంత్, శ్రీనివాస్, సందీప్, సురేష్, సాంబయ్య పల్లె పాలకేంద్రం అధ్యక్షులు ఆవుల ఐలయ్య, కార్యదర్శి బండారి అనిల్, వెటర్నరీ అసిస్టెంట్లు సత్యలక్ష్మి, రాము, గోపాలమిత్ర జానీ, తిరుపతి, తిరుపతి రైతులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram